నిజం రాసే ధైర్యం ఉందా?
అయితే
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
vaarthasandhya@gmail.com



www.vaarthasandhya.in
epaper.vaarthasandhya.in
7396122101,9951751662



RNI TGTEL/25/A5065


# vaartha sandhya వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు




SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV



ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి epaper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 24 సోమవారం 05 - 01 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-


## "పంచాయతీ'కి పల్లెల్లో ఓటు వేశారు ఇప్పుడు 'పట్టణా'ల్లోనూ ఓటు వేయిద్దాం'

- రాష్ట్ర ఎన్నికల కమిషన్ త్వరలోనే పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను రిలీజ్ చేసేందుకు సిద్ధం
- ఈ నెల 10న ఓటర్ల తుది జాబితా
- ఆందోళన కలిగిస్తున్న బోగస్ ఓటర్లు
- పురపాలికల ఎన్నికలు వచ్చే నెల రెండో వారంలో ఉంటాయనే ప్రచారం
- రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలకు జోరుగా ఏర్పాట్లు
- ఈనెల 11 లేదా 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం
- గ్రామాల్లో ఉన్న వారిని పట్టణాల్లోకి మార్చే పనిలో వారంతా నిమగ్నం
- రాష్ట్రంలో ఇప్పటికే 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు జనవరితోనే పాలన గడువు ముగిసిపోయింది




**వార్త సంధ్య, హైదరాబాద్, జనవరి 04 :** రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలకు జోరుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. రాష్ట్ర ఎన్నికల కమిషన్ త్వరలోనే పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను రిలీజ్ చేసేందుకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా నగర, పురపాలికల ఎన్నికల్లో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా తయారు చేసి విడుదల చేశారు. ఈ నెల 10న తుది జాబితా ప్రకటించనున్నారు. కరీంనగర్ నగరపాలక పరిధిలో 3,40,775 మంది ఓటర్లు ఉన్నారు. అభ్యంతరాలను పరిశీలించేందుకు, డివిజన్ల పరిధిలో మార్పులు, చేర్పులు చేసేందుకు చర్యలు చేపట్టే వీలు ఉంది. ఇప్పటికే బోగస్ ఓటర్లు ఉన్నట్లు, ఇతర ప్రాంతాల ఓటర్లు ఉండటంతో ఆశావహులు, మాజీ పాలకవర్గ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - మిగతా 2 లో

## హరీశ్ రావును మరోసారి టార్గెట్ చేసిన కవిత

- మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు
- ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య
- హరీశ్ పార్టీలో సొంతంగా గ్రూపు తయారు చేస్తున్నారని ఆరోపణ
- కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శ
- కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్



**వార్త సంధ్య, హైదరాబాద్, జనవరి 04 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకు న్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు."ఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదు" అని - మిగతా 2 లో

## ఎవర్ని, ఎప్పుడు ఉరి తీయాలో వాళ్లకు బాగా తెలుసు




- కేటీఆర్‌కు మహేశ్ గౌడ్ కౌంటర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
- తెలంగాణను పదేళ్లు పాలించి భ్రష్టు పట్టించారని మండిపడ్డారు
- కాళేశ్వరం అంశంలో ప్రజలతో ఇప్పటికే చీకొట్టించుకున్నారు


## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

- భారత ప్రధాన నరేంద్ర మోదీ
- వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్
- క్రీడాకారులను ఉద్దేశించి వర్చువల్ గా ప్రసంగించిన ప్రధాని మోదీ
- భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు




## కరెంటు లేదు, తిండి లేదు, షాపుల ముందు బారులుతీరిన ప్రజలు

- వెనిజులాలో ప్రస్తుత పరిస్థితి ఇదీ!
- వెనెజువెలాపై అమెరికా ఆకస్మిక సైనిక దాడులు
- విద్యుత్ గ్రిడ్ దెబ్బతినడంతో అంధకారంలో రాజధాని కారకాస్
- ఆహారం, ఫోన్ ఛార్జింగ్ కోసం ప్రజల తీవ్ర ఇబ్బందులు
- అక్కడి దుస్థితిని మీడియాకు వివరించిన భారతీయుడు సునీల్ మల్హోత్రా
- రంగంలోకి దిగిన భారత రాయబార కార్యాలయం, ప్రత్యేక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు



**వార్త సంధ్య, ఢిల్లీ, జనవరి 04 :** వెనెజువెలాపై అమెరికా జరిపిన ఆకస్మిక మెరుపు దాడులతో ఆ దేశం అంధకారంలోకి జారుకుంది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా జరిగిన ఈ దాడుల్లో కీలకమైన మౌలిక సదుపాయాలు, విద్యుత్ గ్రిడ్‌లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో దేశ రాజధాని కారకాస్‌తో పాటు అనేక నగరాలు, పట్టణాలు అంధకారంలో చిక్కుకున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజా జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఆహారం, తాగునీరు, మందులు వంటి నిత్యావసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ దాడుల తదనంతర పరిణామాలను, అక్కడి ప్రజల దయనీయ స్థితిని కారకాస్‌లో నివసిస్తున్న సునీల్ మల్హోత్రా అనే భారతీయుడు మీడియాకు వివరించారు. దాడుల ప్రభావంతో దేశంలో తీవ్ర భయాందోళనకర వాతావరణం నెలకొందని సునీల్ మల్హోత్రా తెలిపారు. "అమెరికా దాడులతో భారీ నష్టం వాటిల్లింది. ముఖ్యంగా విద్యుత్ వ్యవస్థ - మిగతా 2 లో

## మా పునాది వల్లే ఈ మైలురాయి

- భోగాపురం ఎయిర్ పోర్టుపై జగన్ ట్వీట్
- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్‌పై స్పందించిన జగన్
- ఇది ఏపీ అభివృద్ధిలో ఒక మైలురాయి అని వ్యాఖ్య
- మా హయాంలోనే భూసేకరణకు రూ. 960 కోట్లు ఖర్చు చేశామని వెల్లడి
- వేగవంతమైన అనుమతులతో పనులకు బలమైన పునాది వేశామంటూ ట్వీట్



**వార్త సంధ్య, అమరావతి, జనవరి 04 :** విశాఖ పట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండ్ అవ్వడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రస్థానంలో ఒక మైలురాయి అని, విజన్ వైజాగ్ లక్ష్య సాధన దిశగా పడిన కీలక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు ప్రస్తుత దశకు చేరుకోవడానికి తమ ప్రభుత్వ హయాంలో వేసిన బలమైన పునాదే కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ - మిగతా 2 లో

## ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆసక్తికర అంశాలు వెల్లడి




- ఘోస్ట్ సిమ్‌లు, డ్యూయల్ ఫోన్, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లు
- ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తులో కీలక పురోగతి
- 'ఘోస్ట్ సిమ్'లు వాడి పాక్ హ్యాండ్లర్లతో మాట్లాడిన నిందితులు
- గుర్తుపట్టకుండా ఉండేందుకు 'డ్యూయల్ ఫోన్' విధానం
- ఉగ్రకుట్రతో వాట్సాప్, టెలిగ్రామ్ నిబంధనలు మార్చిన కేంద్రం

## మత్తుపదార్థాలపై దండయాత్ర


- ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- పోలీస్‌స్టేషన్ వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రులు 'డ్రగ్స్ వద్దు బ్రో' ఫ్లైలాన్ ఆవిష్కరణ
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాలకు రాజధానిగా మార్చిందని ఆరోపించిన కేంద్ర మంత్రి
- 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ 25 మంది పోలీసులు నాలుగు జిల్లాల్లో సాగించిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర'



**వార్త సంధ్య, అమరావతి, జనవరి 04 :** 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ 25 మంది పోలీసులు నాలుగు జిల్లాలు, 75 మండలాలు, 508 గ్రామాల్లో 51 రోజులపాటు 1,300 కి.మీ దూరం సాగించిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర' శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో శనివారం పూర్తయింది. ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టి, ఈగల్ టీం ఐజీ రవికృష్ణ, శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్పీలు, వేల మంది విద్యార్థులు, పోలీసులు, - మిగతా 2 లో

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం
- వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం
- ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- 2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం
- రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు




**వార్త సంధ్య, అమరావతి, జనవరి 04 :** భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన - మిగతా 2 లో

# సంపాదకీయం

## దౌత్య చొరవలు..



భారత విదేశాంగమంత్రి జయశంకర్ ఢాకాలో బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలీదాజియా అంత్యక్రియలకు హాజరై, ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఖలీదా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారిఖ్ రహ్మాన్‌తో జైశంకర్ కరచాలనం చేస్తున్న చిత్రాన్ని అక్కడి భారత హైకమిషనర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేశారు. భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఢిల్లీలోని బంగ్లాదేశ్ దౌత్యకార్యాలయంలో కాలూని, ఖలీదా కన్నుమూత మీద ఆవేదన ప్రకటిస్తూ సంతాపవాక్యాలు రాశారు. మంగళవారం ఉదయం ఆమె మరణవార్త వెలువడగానే భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒకసారి గతాన్ని కూడా గుర్తుచేసుకుంటూ బేగం ఆధ్వర్యంలో భారత్‌బంగ్లా బంధం బలపడటానికి కృషిజరిగిందని ప్రస్తుతించారు. 2015లో ఆమెతో భేటీ అయ్యాయని, ఆమె దార్శనికురాలని శ్లాఘించారు. ఖలీదాజియా అనారోగ్యంతో ఆస్పత్రిలోచేరగానే ఆమె చికిత్సకు అవసరమైనంత సాయం చేయడానికి తాము సిద్ధమంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేసినందుకు బీఎన్‌పి కృతజ్ఞతలు కూడా తెలియచేసింది. భారత్ వైఖరిమారిపోతోందా? అంటూ రేగుతున్న ప్రశ్నలను, సాగుతున్న చర్చలనూ అటుంచితే, బంగ్లాదేశ్‌తో భవిష్యత్ సంబంధాలను కాస్తంత మెరుగుపరుచుకోవడానికి ఇటువంటి దౌత్యపరమైన చొరవలూ చర్యలూ ఉపకరిస్తాయి. బేగమ్‌లు ఇద్దరూ లేని బంగ్లాదేశ్ కొత్త ప్రయాణం ఆరంభించిందని మీడియా వ్యాఖ్యానిస్తోంది. పదిహేడేళ్ళుగా బ్రిటన్‌లో ఉంటున్న తారిఖ్ రాకతో బంగ్లాదేశ్ దశదిశ మారిపోబోతున్నాయని కూడా అంటున్నారు. ఎప్పుడెప్పుడని అంతా ఎదురుచూస్తున్నా, ఫిబ్రవరి 12నాటి ఎన్నికల ప్రకటన వెలువడేంతవరకూ వ్యూహాత్మకంగా ఆగి, ఆ తరువాత కానీ ఆయన రాకను బీఎన్పీ ఖరారుచేయలేదు. తారిఖ్ దేశంలో కాలూనిన ఐదురోజుల్లో ఖలీదా కన్నుమూశారు. జైలునుంచి విడుదలయ్యేప్పటికే తన తల్లి తీవ్ర అస్వస్థతతో ఉన్నారంటూ తారిఖ్ చేసిన వ్యాఖ్యలూ విమర్శల వెనుక షేక్ హసీనా మీద కక్షమాత్రమే కాదు, రాబోయే ఎన్నికలు, భవిష్యత్ రాజకీయ వ్యూహం కూడా ఉన్నాయి. వచ్చేనెల జరగబోయే ఎన్నికల్లో బిఎన్‌పి ఘనవిజయం సాధిస్తుందన్న ప్రచారంలో అతిశయోక్తి ఏమీ లేదు. బరిలో బలమైన ప్రత్యర్థి లేనందున అది సునాయాస విజయం. జమాత్‌ఎఇస్లామీ సైతం అతిబలంగా ఉన్నందున బిఎన్‌పి తరువాతస్థానంలో ఇదే ఉంటుందట. హసీనాకు వ్యతిరేకంగా సాగిన జూలై తిరుగుబాటులో కీలకభూమిక నిర్వహించిన నేషనల్ సిటిజన్‌పార్టీ (ఎన్‌సిపి)తో పొత్తు సాధించిన ఉత్సాహంలో జమాతే ఉంది. పాకిస్థాన్‌తో యుద్ధాన్ని, బంగ్లాదేశ్ విముక్తిని తీవ్రంగా వ్యతిరేకించిన ఈ పాక్ అనుకూల ఇస్లామిక్ పార్టీ 20012006మధ్యకాలంలో బిఎన్‌పి ప్రభుత్వంలో భాగస్వామిగా కరుడుగట్టిన భారత వ్యతిరేక వైఖరిని ప్రదర్శించింది. తన ఏలుబడిలో జమాతేతో హసీనా నిత్య యుద్ధం చేశారు. ఎన్నికల్లో పాల్గొనడానికి అనర్హమైనదని 2013లో కోర్టు ప్రకటించడంతో వెనక్కుపోయిన ఈ సంస్థను 2024లో నోబెల్ విజేత మహ్మద్ యూనిస్ ప్రభుత్వం తిరిగి రక్షించింది. రేపటి ఎన్నికల్లో అద్భుత విజయం సాధించబోతున్న ఈ సంస్థ పూర్తి ఇస్లామిక్ పాలనకోసం పట్టుబట్టకపోయినా, ప్రభుత్వ భాగస్వామిగా పాలనమీదా, దేశం పాటించబోయే విలువలమీదా ఎంత ఒత్తిడితేగలదో ఊహించుకోవచ్చు.ఫిబ్రవరి తరువాత పొరుగుదేశంలో పాలన ఎవరిచేతుల్లో ఉండబోతోందో వారితో సత్సంబంధాలు కలిగివుండటం భారత్‌కు అవసరం. హసీనా పాత్రలేని, అవామీలీగ్‌కు చోటులేని భవిష్యత్ బంగ్లాదేశ్‌తో వ్యవహారం సాగించాలంటే అక్కడ ఉన్నవాటిలోనే వెతుక్కోవాలి. దాదాపు అన్ని పార్టీలతో సత్సంబంధాల కోసం భారత్ ప్రయత్నాలు సాగిస్తోందని వార్తలు వింటున్నాం. భారత ప్రతినిధి ఒకరు తనతో ఇప్పటికే భేటీ అయ్యారనీ, అయితే ఆ విషయాన్ని రహస్యంగా ఉంచమని కోరారని జమాతే అధ్యక్షుడు షఫీఖుర్ రహ్మాన్ బుధవారం ఓ వ్యాఖ్యచేశారు. మీకు పాకిస్థాన్‌తో చారిత్రక అనుబంధం ఉన్నది కదా? అన్న ప్రశ్నకు తాము ఎవరిపక్షమూ కాదని, అన్ని దేశాలతో సత్సంబంధాలు కోరుకుంటున్నామని మాటవరుసకైనా అన్నందుకు సంతోషించాల్సిందే. బిఎన్‌పి తప్ప బరిలో మరో ప్రత్యామ్నాయం లేనందున, నచ్చినా నచ్చకున్నా రేపటిపాలకులనూ, ప్రభుత్వంలో భాగస్వాములనూ భారత్ ఇప్పటినుంచే మచ్చికచేసుకోవడం తప్పదు. భారత్‌బంగ్లా సంబంధాలు ఎవరి ఆధ్వర్యంలో ఒక వెలుగువెలిగాయో తెలిసికూడా, కన్నుమూసిన ఖలీదాను ప్రత్యేకంగా శ్లాఘించకా తప్పదు.

## భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

**మొదటిపేజీ తరువాయి** – దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## మా పునాది వల్లే ఈ మైలురాయి

**మొదటిపేజీ తరువాయి** – సందర్భంగా జగన్ స్పందిస్తూ, మా పాలనా కాలంలో ఈ ప్రాజెక్టుకు వేగవంతమైన అనుమతులు సాధించాం. భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ. 960 కోట్లు ఖర్చు చేయడం ద్వారా ప్రాజెక్టుకు పటిష్ఠమైన పునాది వేశాం. ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన పనుల్లో గణనీయమైన భాగం అప్పుడే పూర్తయింది. ఆ రోజు మేం చేసిన కృషే ఇవాళ్టి ఈ కీలక మైలురాయిని చేరుకోవడానికి ముఖ్య కారణంc అని వివరించారు.ఎయిర్‌పోర్టు నిర్మాణంలో అసాధారణ కృషి చేసిన జీఎంఆర్ గ్రూప్‌కు జగన్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా, విశాఖపట్నం పోర్టును భోగాపురం విమానాశ్రయంతో అనుసంధానించే బైపాస్ జాతీయ రహదారి ప్రాజెక్టుకు 2023 మార్చిలో ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## హరీశ్ రావును మరోసారి టార్గెట్ చేసిన కవిత

**మొదటిపేజీ తరువాయి** – ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు.అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.ద

## ఎవర్ని, ఎప్పుడు ఉరి తీయాలో వాళ్లకు బాగా తెలుసు



**మొదటిపేజీ తరువాయి** – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌లో అహంకారం పరాకాష్టకు చేరిందని అన్నారు. తెలంగాణను పదేళ్లు పాలించి భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. బండారం బయటపడుతుందనే అసెంబ్లీ నుంచి పారిపోయారని విమర్శించారు. కాళేశ్వరం అంశంలో ప్రజలతో ఇప్పటికే చీకొట్టించు కున్నారు.. ఇప్పుడు పాలమూరు విషయం వచ్చేసరికి పక్కదారి పట్టించాలని చూస్తున్నా రని అన్నారు. ఎవరిని, ఎప్పుడు ఉరితీయాలో తెలంగాణ ప్రజలకు తెలుసు.. ఇప్పటికే నిరూపించారు కూడా అని కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్, జూబ్లీహిల్స్, స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పినా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రావడం లేదు.. ఇప్పుడు కూడా మారకపోతే ప్రజలే తరిమి కొడతారని అన్నారు.అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడే భాష సరిగా లేదు. అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకునేందుకు పదే పదే బీఆర్ఎస్ నేతలను, కేసీఆర్‌ను తిడుతున్నారు. వికృతమైన మాటలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరు. ముఖ్యమంత్రికి నీటిపారుదల రంగంపై కనీస అవగాహన లేదు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా ఏమీ తెలియదు. తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి ప్రాణాలు ఇస్తానంటున్నారు. ఇప్పటివరకు తీసిన ప్రాణాలు చాలు అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తాజాగా కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించిన మహేశ్ కుమార్ గౌడ్ పై విధంగా కౌంటర్ ఇచ్చారు.

## మత్తుపదార్థాలపై దండయాత్ర



**మొదటిపేజీ తరువాయి** – వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొని 'డ్రగ్స్ వద్దు బ్రో' అని నినదించారు.'డ్రగ్స్ వద్దు బ్రో': మొదట ఇచ్ఛాపురంలో పోలీస్‌స్టేషన్ వద్ద కేంద్ర, రాష్ట్ర మంత్రులు 'డ్రగ్స్ వద్దు బ్రో' పైలాన్ ఆవిష్కరించారు. అనంతరం అక్కడి నుంచి సాంస్కృతిక ప్రదర్శనలతో రాజావారి మైదానం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రితో పాటు ప్రముఖులు సైకిల్ తొక్కగా, హోంమంత్రి ద్విచక్ర వాహనం నడుపుతూ వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల, నరసన్నపేట, పలాస ఎమ్మెల్యేలు ఎన్.ఈశ్వరరావు, బగ్గ రమణమూర్తి, గౌతు శిరీష పాల్గొన్నారు.గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్: ఉక్కు సంకల్పంతో పోలీసులు గంజాయి, ఇతర మత్తుపదార్థాలపై సాగిస్తున్న దండయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆయన సంకల్పానికి దీటుగా గంజాయి రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చేందుకు పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి, మాదకద్రవ్యాలకు రాజధానిగా మార్చిందన్నారు. దీనికి అప్పట్లో ఎంపీగా ఉన్న తను సిగ్గుపడేవాడినని తెలిపారు. మాదకద్రవ్యాల నుంచి బయటపడకపోతే ఏపీ కూడా పంజాబ్‌లా మారే ప్రమాదం ఉందని అందుకే ఈ మాదక ద్రవ్యాల సమస్యను గుర్తించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామని కేంద్ర మంత్రి వివరించారు. ముగింపు కార్యక్రమంలో లక్షా 14 వేల మంది విద్యార్థులు 36 వేల మంది ప్రజలు భాగస్వాములయ్యారు. 'మత్తు వీడండి – ప్రాణాలు కాపాడుకోండి' అంటూ ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలతో, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కూటమి ప్రభుత్వం డ్రగ్స్‌పై ఉక్కు పాదం మోపుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ మంచిగా ఉందని యువత అన్నారు.గంజాయి, మాదకద్రవ్యాల మత్తులో పిల్లలు తల్లిదండ్రుల పట్ల క్రూరంగా ప్రవర్తిస్తుండటంతో రక్షణ కల్పించాలని వారు పోలీసులను ఆశ్రయిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీసులు సామాజిక బాధ్యతతో పనిచేస్తున్నారని తెలిపారు. రాబోయే తరాల కోసం పోలీసులు సాగించిన సైకిల్‌యాత్ర విద్యార్థులు, యువతలో చైతన్యం నింపిందని తెలిపారు. ఇప్పటివరకు మాదకద్రవ్యాల కేసుల్లో 95 మందికి శిక్షలు పడ్డాయని, 53 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని హోంమంత్రి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పులి వేషగాళ్ల ఆటలు, కోలాటం, కోయనృత్యాలు, యముడు, హనుమంతుడి వేషధారణలు, వేదిక వద్ద విద్యార్థుల నృత్య ప్రదర్శనలు చూపరులను అలరించాయి. 30 మండలాలను కలుపుతూ సాగిన ఈ అభ్యుదయం సైకిల్ యాత్రకి విశేష స్పందన లభించింది. ఈ యాత్రలో పోలీసులతో పాటు విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారు. డిసెంబరు 31న యాత్ర ముగించాల్సి ఉన్నా ప్రజల అభ్యర్థన మేరకు మరికొన్ని రోజులు పొడిగించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా గతేడాది నవంబర్ 21న అనకాపల్లి జిల్లా పాయకరావు పేటలో అభ్యుదయం సైకిల్ యాత్ర ప్రారంభమైంది.

## కరెంటు లేదు, తిండి లేదు, షాపుల ముందు బారులుతీరిన ప్రజలు

**మొదటిపేజీ తరువాయి** – కుప్పకూలింది. కరెంటు లేకపోవడంతో కారకాస్‌లోని అన్ని ప్రధాన సూపర్ మార్కెట్లు, పెద్ద దుకాణాలు మూతపడ్డాయి. కేవలం కొన్ని చిన్న దుకాణాలు మాత్రమే తెరిచి ఉన్నాయి. వాటి ముందు నిత్యావసరాల కోసం ప్రజలు బారులు తీరుతున్నారు.ఒక్కో దుకాణం ముందు 500 నుంచి 600 మంది వరకు పొడవైన క్యూలలో గంటల తరబడి నిలబడుతున్నారు. మందుల కోసం ఫార్మసీల వద్ద కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు రావడానికి కూడా జంకుతున్నారని, దీంతో నగరంలోని చాలా ప్రాంతాలు నిర్మానుష్యంగా మారాయని ఆయన పేర్కొన్నారు.

**ధ్వంసమైన కీలక స్థావరాలు**

ఈ దాడుల్లో అమెరికా సైన్యం కీలకమైన ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుందని సునీల్ తెలిపారు. "కారకాస్ అంతర్జాతీయ విమానాశ్రయంపై దాడి జరిగింది. నగరానికి సుమారు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేశంలోనే అతిపెద్ద వైమానిక స్థావరం కూడా ధ్వంసమైంది. ముఖ్యంగా, ఫోర్ట్ ట్యూనా మిలిటరీ స్థావరంపై జరిగిన దాడిలో ఎక్కువ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది" అని ఆయన వివరించారు. ఈ దాడుల వల్ల ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని, బస్సులు, ఇతర వాహనాలు ఎక్కడికక్కడ



నిలిచిపోయాయని చెప్పారు.

**ఫోన్ ఛార్జింగ్ కోసం అవస్థలు**

కరెంటు సరఫరా లేకపోవడంతో ఆధునిక జీవన విధానంలో అత్యంత కీలకమైన మొబైల్ ఫోన్ల వాడకం కష్టతరంగా మారింది. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో ప్రజలు తమ ఆత్మీయులతో మాట్లాడటానికి, సమాచారం తెలుసుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ఫోన్లు ఛార్జ్ చేసుకునేందుకు ప్రజలు పడుతున్న పాట్లు అక్కడి దయనీయ పరిస్థితికి అద్దం పడుతున్నాయి. రోడ్లపై అడపాదడపా వెలుగుతున్న కొన్ని సోలార్ విద్యుత్ దీపాల కిందకు చేరి ప్రజలు తమ ఫోన్లకు ఛార్జింగ్ పెట్టుకుంటున్నారు. తాను కూడా తన ఫోన్‌కు ఛార్జింగ్ పెట్టేందుకు చాలా దూరం నడిచి వెళ్లాల్సి వచ్చిందని సునీల్ మల్హోత్రా చెప్పారు. విద్యుత్ సరఫరా ఎప్పుడు పునరుద్ధరించబడుతుందనే దానిపై స్థానిక అధికారుల నుంచి ఎలాంటి స్పష్టమైన సమాచారం లేదని, దీంతో ప్రజల్లో అనిశ్చితి, ఆందోళన మరింత పెరిగాయని ఆయన అన్నారు.

**భారతీయుల కోసం ఎంబసీ చర్యలు**

వెనెజువెలాలో భారతీయుల సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో వారిని ఆదుకునేందుకు అక్కడి భారత రాయబార కార్యాలయం వెంటనే స్పందించింది. వెనెజువెలాలో నివసిస్తున్న భారతీయులందరి కోసం ప్రత్యేకంగా ఒక వాట్సప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. ఈ గ్రూప్ ద్వారా అక్కడి భారతీయులకు నిరంతరం ముఖ్యమైన సూచనలు, సలహాలు అందిస్తూ భద్రతాపరమైన మార్గదర్శకాలను జారీ చేస్తోంది.ఎంబసీ అధికారులు అందరితో టచ్‌లో ఉంటూ వారికి ధైర్యం చెబుతున్నారు. ప్రస్తుతం వెనెజువెలాలో నెలకొన్న సంక్షోభం ఎప్పటికి ముగుస్తుందో తెలియక ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

## 2036 ఒలింపిక్స్ నిర్వహణ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నాం

**మొదటిపేజీ తరువాయి** – భారతదేశం క్రీడా రంగంలో సరికొత్త శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న ఆయన.. క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా భారత్ భవిష్యత్తులో చేపట్టబోయే మెగా స్పోర్ట్స్ ఈవెంట్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 2036 ఒలింపిక్స్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడమే లక్ష్యంగా భారత్ ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని వెల్లడించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్ హక్కులను దక్కించుకోవడానికి ఎక్కడా రాజీపడకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే, 2030 కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని మోదీ స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో భారత్ తన సత్తాను చాటుతోందని, గత దశాబ్ద కాలంలో అండర్-17 ఫిఫా వరల్డ్ కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్లతో సహా 20కి పైగా అంతర్జాతీయ ఈవెంట్లను మన దేశం విజయవంతంగా నిర్వహించిందని గుర్తు చేశారు.వాలీబాల్ క్రీడ గొప్పతనాన్ని వివరిస్తూ.. ఇది కేవలం ఆట మాత్రమే కాదని, సహకారం, సమతుల్యత (బ్యాలెన్స్)తో కూడిన ప్రక్రియ అని మోదీ అభివర్ణించారు. బంతిని కింద పడకుండా గాలిలోనే ఉంచేందుకు చేసే ప్రయత్నంలో క్రీడాకారుల పట్టుదల కనిపిస్తుందన్నారు. 'టీమ్ ఫస్ట్' అనే నినాదంతో ప్రతి క్రీడాకారుడు జట్టు విజయం కోసమే ఆడాలని సూచించారు. వ్యక్తిగత నైపుణ్యాలు వేరైనా, సమష్టి కృషితోనే విజయాలు సాధ్యమవుతాయని



పేర్కొన్నారు.జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ 72వ జాతీయ వాలీబాల్ టోర్నీలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి 58 జట్లు పాల్గొంటున్నాయి. సుమారు 1,000 మందికి పైగా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ టోర్నీ ద్వారా భారతీయ వాలీబాల్‌లో ఉన్న అత్యుత్తమ ప్రమాణాలు, క్రీడాస్ఫూర్తి వెలుగులోకి వస్తాయని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

## ఢిల్లీ పేలుళ్ల కేసులో ఆసక్తికర అంశాలు వెల్లడి

**మొదటిపేజీ తరువాయి** – ఢిల్లీ ఎర్రకోట సమీపంలో గతేడాది జరిగిన కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కీలక విషయాలు వెలుగులోకి తెచ్చింది. ఈ కేసులో అరెస్టయిన 'వైట్ కాలర్' ఉగ్రవాదులు.. పాకిస్థాన్‌లోని తమ హ్యాండ్లర్లతో మాట్లాడేందుకు 'ఘోస్ట్ సిమ్' కార్డులు, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లను వాడినట్లు తేలింది.విచారణలో నిందితులైన వైద్యులు 'డ్యూయల్ ఫోన్' విధానాన్ని అనుసరించినట్లు ఎన్ఐఏ గుర్తించింది. ఒక ఫోన్‌ను తమ వ్యక్తిగత, వృత్తిపరమైన అవసరాలకు వాడుతూ, రెండో ఫోన్‌ను కేవలం ఉగ్ర కార్యకలాపాలకే పరిమితం చేశారు. ఈ 'టెర్రర్ ఫోన్'లో వాట్సాప్, టెలిగ్రామ్ వంటి యాప్‌ల ద్వారా పాకిస్థాన్‌లోని 'ఉకాసా', 'ఫైజాన్', 'హష్మీ' అనే కోడ్ నేమ్స్ ఉన్న హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరిపారు.నకిలీ లేదా ఇతరుల ఆధార్



వివరాలతో తీసుకున్న సిమ్‌లనే 'ఘోస్ట్ సిమ్'లుగా పిలుస్తున్నారు. ఈ సిమ్ కార్డు ఫోన్‌లో లేకపోయినా ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లు పనిచేసేలా ఈ టెక్నాలజీని వాడుకున్నారు. దీనివల్ల వీరిని ట్రేస్ చేయడం కష్టంగా మారింది. హ్యాండ్లర్ల నుంచి యూట్యూబ్ ద్వారా ఐఈడీల తయారీ నేర్చుకుని దేశంలో దాడులకు ప్లాన్ చేసినట్లు తేలింది.ఈ ఉగ్ర కుట్ర వెలుగులోకి రావడంతోనే కేంద్ర టెలికమ్యూనికేషన్ల విభాగం (డాట్) గతేడాది నవంబర్‌లో కీలక నిబంధనలు తీసుకొచ్చింది. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి యాప్‌లు ఇకపై ఫిజికల్ సిమ్ కార్డు డివైజ్‌లో ఉంటేనే పనిచేసేలా చట్టం చేసింది. ఒకవేళ సిమ్ తీసేస్తే లేదా ఫోన్ మార్చితే ఆటోమేటిక్‌గా లాగౌట్ అయ్యేలా నిబంధనలు అమలులోకి వచ్చాయి. గతేడాది నవంబర్ 10న జరిగిన ఈ పేలుడులో పలువురు ప్రాణాలు కోల్పోగా, ఎన్ఐఏ విచారణను మరింత ముమ్మరం చేసింది.

## "పంచాయతీ'కి పల్లెల్లో ఓటు వేశారు ఇప్పుడు 'పట్టణా'ల్లోనూ ఓటు వేయిద్దాం'

**మొదటిపేజీ తరువాయి** – పురపాలికల ఎన్నికలు వచ్చే నెల రెండో వారంలో ఉంటాయనే ప్రచారం నేపథ్యంలో ప్రస్తుత ఓటర్ల జాబితాలో లేని వారిని గుర్తించి కొత్తగా ఓటర్లను నమోదు చేసేందుకు ఆశావహులు కసరత్తు చేస్తున్నారు. ఇతర ప్రాంతాలు, గ్రామాల్లో ఉన్న వారిని పట్టణాల్లోకి మార్చే పనిలో వారంతా నిమగ్నమయ్యారు. ఆధార్‌కార్డులు, వివరాలు సేకరించి మీసేవ కార్యాలయాలు, ఆన్‌లైన్ సెంటర్లలో నమోదు చేసుకుంటున్నారు. అయితే ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వాల్సి ఉంది. దీనికి అదనంగా ఓటరు జాబితా వస్తోంది. దాని ఆధారంగానే ఓటు వేసేందుకు వీలు ఉండనుంది.గ్రామీణ ప్రాంతాల్లో, సొంతూరులో ఉన్న వారికి సంబంధించి పట్టణాల్లోనూ రెండు చోట్ల ఓటరుగా ఉన్నారు. ఉద్యోగాలరీత్యా, పిల్లల చదువులు, వ్యాపారాలు చేసుకునే వారికి సొంతంగా ఇళ్లు, అద్దె ఇళ్లలో ఉంటున్నారు. వీరంతా పంచాయతీ ఎన్నికల్లో అక్కడ ఓటు వేస్తున్నారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఇక్కడా ఓటు వేయనున్నారు.కరీంనగర్‌లోని ఒక ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉంటున్న ఆంజనేయులు ఇటీవల తిమ్మాపూర్ మండలంలోని ఒక గ్రామంలో తనతోపాటు కుటుంబ సభ్యులతో కలిసి పంచాయతీ ఎన్నికల్లో ఓటువేసి తిరిగి వచ్చారు. అది సొంతూరు కావడంతో అక్కడ ఓటు హక్కు ఉంది. పట్టణాల్లో పుర, నగరపాలిక ఎన్నికలు వస్తుండటంతో పల్లెలో ఓటు హక్కు ఉన్న వారందరి వివరాలు సేకరించి ఓటు మార్చుకునేందుకు ఇక్కడి ఆశావహులు ప్రయత్నాలను ప్రారంభించారు. ఇలాంటి వారందరినీ కొత్తగా ఓటర్ల జాబితాలోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నారు.రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ సిద్ధమైన విషయం తెలిసిందే. ఈనెల 11 లేదా 20వ తేదీలోగా నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లుగానే




రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కసరత్తు ప్రారంభించింది. గడువు ముగిసిన 117 మున్సిపాలిటీ పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈనెల 10న తుది జాబితా వెలువరిస్తుంది. దీంతో ఈనెల 11న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యేందుకు అవకాశం ఉంది. ఒకవేళ సంక్రాంతి పండగ, సెలవుల కారణంగా కుదరకపోతే 20న విడుదల చేస్తారు. ఇందుకు అనుగుణంగా, మిగతా ప్రక్రియ సజావుగా సాగేలా పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ఇప్పటికే సిద్ధమైంది. రాష్ట్రంలో ఇప్పటికే 120 మున్సిపాలిటీలు, 9 కార్పొరేషన్లకు జనవరితోనే పాలన గడువు ముగిసిపోయింది. అప్పటి నుంచి అవి ప్రత్యేక అధికారుల పాలనలోనే నడుస్తున్నాయి. ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్లు, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని 2 మున్సిపాలిటీల పాలక వర్గాలకు ఏప్రిల్ వరకు గడువు ఉండటంతో మినహాయింపు ఇవ్వవచ్చనేది సమాచారం. జీహెచ్ఎంసీకి వచ్చే ఫిబ్రవరి, మిగిలిన వాటికి మే నెల వరకు గడువు అనేది ఉంది.

# నియోజకవర్గంలో పెరుగుతున్న హత్యా నేరాలు

**కోడి పంథ్యాల వల్ల నేరాలు మరింత పెరిగేనా**

**సంక్రాంతి కోడి పంద్యాల కత్తులతో పక్షుల హింస నివారణ జరిగేనా**

**జూదాలు గేమింగ్ నివారణ చట్టాలు పటిష్టంగా అమలు చర్యలు జరిగేనా**

**బరులకిచ్చిన స్థలాల యజమానుల పై చర్యలు ఎక్కడా**

**నివారణ కోసం కనబడని రెవెన్యూ,పశు శాఖ లు**

**తూతూమంత్రంగా పిట్టి కేసులు నమోదు**



**కృష్ణాజిల్లా బ్యూరో జనవరి 04 వార్త సంధ్య :** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని,జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో ప్రతి యేటా సంక్రాంతి సందర్భంగా గతంలో లేని ఆనవాయితీ కోడి పంద్యాల కోసం బరులు ఏర్పాటు చేసి అదే ఆనవాయితీగా మారుతుంది. జగ్గయ్యపేట పట్టణం,మండలంలో షేర్ మహమ్మద్ పేట,చిల్లకల్లు, తిరుమలగిరి, అనుమంచిపల్లి, బూదవాడ, గండ్రాయి, బలుసుపాడు, వత్సవాయి మండలంలో వత్సవాయి, లింగాల, సింగవరం, పోలంపల్లి, భీమవరం,కంభంపాడు,పెనుగంచిప్రోలు మండలంలో పెనుగంచిప్రోలు,నవాబు పేట పలు గ్రామాలలో బరులు ఏర్పాటు చేసి కోడి పంద్యాలను కొందరు వ్యక్తులు ఆడించడం జరుగుతుంది.కోడి పందాలు ఆటలలో బరులలో కోడిలకు పదునైన కత్తులు కట్టి పక్షుల హింస నేర ప్రవృత్తి గా పంథ్యాలను ఆడటం జరుగుతుంది.కోడి పంద్యాలు ఆటలలో చట్ట వ్యతిరేక పేకాట,గుండాటా,లోనా బైటా,కాయిరాజా కాయి లాంటి ప్రభుత్వం అనుమతులు లేని జూదాలు సైతం ఆటలను ప్రతి యేటా ప్రజలు చూస్తుండ గానే బహిరంగంగా ఆడటం జరుగుతుంది.ఈ విషయంలో పోలీసు శాఖ మాత్రం కొన్ని సందర్భాలలో ప్రజలకి అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందే తప్ప నివారణ మాత్రం కనబడటం లేదు.కానీ సంక్రాంతి పండుగ సందర్భంగా చట్ట వ్యతిరేక ఆటలు సందర్భంగా పోలీసు శాఖలోని సిబ్బంది పండుగ సెలవుల నిమిత్తం తగ్గటంతో కోడి పంద్యాలు,బరులలో ఆడే చట్ట వ్యతిరేక ఆటలు పెరగడంతో పాల్గొన్న ప్రజలు బెట్టింగ్ లను పెట్టడం జరుగుతుంది.కోడి పంద్యాలలో కోడి కాళ్ళకు కత్తులు కట్టడంతో హింస ప్రేరిపించడం,బెట్టింగులు పెట్టడంతో ఆర్థిక నష్టం,చట్ట వ్యతిరేక పేకాట,గుండాటా,లోనా బైటా,కాయిరాజా కాయి లాంటి ప్రభుత్వ అనుమతులు లేని జూదం ఆటలను పలు సంఘ విధ్వంసకర చర్యలకు కొందరు వ్యక్తులు పాల్పడుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికే బూదవాడ గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన తరా స్థాయి వివాదాలు, జగ్గయ్యపేట,షేర్ మహమ్మద్ పేట,చిల్లకల్లు శివారు ప్రాంతాలలో గుర్తు తెలియని హత్యలు జరిగిన విషయం తెలిసిన విషయమే.గతంలో లింగాల లో కోడి పంద్యాల ఆటలో జరిగిన అల్లర్ల తో లా అండ్ ఆర్డర్ కి ప్రాబ్లం తలెత్తిన పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పటికే జగ్గయ్యపేట నియోజకవర్గంలో హత్యలు పెరుగుతున్నాయని,కోడి పంద్యాల నిర్వహణ జరిగితే గ్రామాలలో గొడవలు కాస్త ముదిరి లా అండ్ ఆర్డర్ తలెత్తే పరిస్థితులు నెలకొన్నే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు.దీని పై ప్రత్యేక శ్రద్ధతో జిల్లా ఉన్నతాధికారులు బరులకి స్థలాలను ఇచ్చిన వారి చర్యలు తీసుకొని,వారి ప్రభుత్వ పథకాలను రద్దు చేయాలని,బరులు ఏర్పాటు చేసి కేసులలో నేరస్తులుగా ఉన్న వ్యక్తులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయాలని,పలు మార్లు ఇట్టువంటి కోడి పంద్యాల ఆటలలో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులు ఈ సంవత్సరం ఆడిస్తే వారి పై పీడి యాక్ట్ పెట్టాలని,ఇటువంటి ఆటల నివారణ కోసం ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 మరియు జంతుహింస నివారణ చట్టం-1960 క్రింద,ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ (సెక్షన్ 10) మరియు జంతుహింస నివారణ చట్టం (సెక్షన్ 34) క్రింద,పందేలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి 144 సెక్షన్ విధించి, నిఘా పెంచి నియోజకవర్గంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా సంక్రాంతి జరుపుకునేలా చూడాలని పలువురు పక్షి ప్రేమికులు ప్రభుత్వాని కోరుకుంటున్నారు.

# రోడ్డు మీద ఎక్కడ పడితే అక్కడ వెలసిన ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్

**అతిగా ఫాస్ట్ ఫుడ్స్ తింటే ప్రాణాలకే ప్రమాదమా?నిపుణులు ఏమి చెబుతున్నారు అంటే?**

**ఫాస్ట్ ఫుడ్ వినియోగంపై వైద్య నిపుణుల తీవ్ర హెచ్చరిక**

**గుండె, కాలేయం, రక్తనాళాలకు నిశ్శబ్దంగా నష్టం వాటిల్లుతుందని వెల్లడి**

**కృష్ణాజిల్లా బ్యూరో జనవరి 04 వార్త సంధ్య :**

**ప్రపంచవ్యాప్తంగా అనారోగ్యకరమైన ఆహారం వల్ల ఏటా 1.1 కోట్ల మరణాలు**



**వార్త సంధ్య :**యువతలోనూ గుండెపోటు, పక్షవాతం ముప్పు పెరుగుతోందని ఆందోళన.నిత్యం ఫాస్ట్ ఫుడ్స్ తినే అలవాటు ఆరోగ్యాన్ని తీవ్రంగా. దెబ్బతీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీర్ఘకాలంలో ఈ అలవాటు క్యాన్సర్, హృద్రోగాలు వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీసి, ప్రాణాలకే ముప్పు తెచ్చిపెడుతుందని వారు స్పష్టం చేశారు.ఇటీవల సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాకు చెందిన 11వ తరగతి విద్యార్థిని, అతిగా జంక్ ఫుడ్ తినడం వల్ల డిసెంబర్‌లో ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)లో చికిత్స పొందుతూ మరణించిందని ప్రచారం జరిగింది. అయితే, తమ కుమార్తె పేగులకు సంబంధించిన ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతూ మరణించిందని బాలిక కుటుంబ సభ్యులు తెలిపారు. మీడియా కథనాల ప్రకారం, ఆ బాలిక తీవ్రమైన టైఫాయిడ్, క్షయవ్యాధి వంటి పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతోందని తెలిసింది. చివరకు గుండెపోటు కారణంగానే ఆమె మరణించిందని ఎయిమ్స్ వైద్యులు అధికారికంగా ప్రకటించారు.ఈ నేపథ్యంలో ఫాస్ట్ ఫుడ్ అలవాటుపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ, ఐఎంఏ కొచ్చిన్ మాజీ అధ్యక్షుడు, కేరళ రీసెర్చ్ సెల్ కన్వీనర్ డాక్టర్ రాజీవ్ జయదేవన్ కీలక విషయాలు వెల్లడించారు.ఫాస్ట్ ఫుడ్‌ను అలవాటుగా, అతిగా తినడం వల్ల ఊబకాయం, ఫ్యాటీ లివర్, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయి. కానీ, దీనివల్ల పేగులకు రంధ్రాలు పడతాయనడంలో వాస్తవం లేదు. యువతలో సాధారణంగా టైఫాయిడ్, క్షయ, డ్యుయోడెనల్ అల్సర్ లేదా తీవ్రమైన అపెండిసైటిస్ వంటి కారణాల వల్ల పేగులకు రంధ్రాలు పడతాయి" అని ఆయన వివరించారు.ఢిల్లీలోని ఒక ప్రముఖ ఆసుపత్రికి చెందిన గ్యాస్ట్రో విభాగం ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ బన్సల్ మాట్లాడుతూ, "ఫాస్ట్ ఫుడ్ తినే అలవాటు గుండె, కాలేయం, రక్తనాళాలను నిశ్శబ్దంగా దెబ్బతీస్తుంది. ఇది ఊబకాయం, అధిక చక్కెర, అధిక రక్తపోటుకు కారణమై, ఆరోగ్యంగా కనిపిస్తున్న యువతలో కూడా గుండెపోటు, పక్షవాతం, ఆకస్మిక మరణాల ప్రమాదాన్ని పెంచుతుంది" అని ఐఏఎన్ఎస్‌కు తెలిపారు. అధ్యయనాల ప్రకారం, ఫాస్ట్ ఫుడ్ వినియోగం 'ఆల్-కాజ్ మోర్టాలిటీ' (అన్ని కారణాల వల్ల సంభవించే మరణాల ప్రమాదం)తో ముడిపడి ఉంది. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్ల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 1.1 కోట్ల మంది ప్రాణాలు కోల్పోతున్నారని అంచనా.ఫాస్ట్ ఫుడ్ వల్ల బరువు పెరగడం, పోషకాహార లోపం, జీర్ణ సమస్యలు, మూడ్ స్వింగ్స్ వంటివి కూడా సంభవిస్తాయి. ఇవన్నీ కలిసి దీర్ఘకాలంలో మనిషి ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## తిరువూరు మెప్మా రుణాల వ్యవహారంలో అక్రమాల పరంపర

**తవ్వితే పాములే కాదు అనకొండలు కూడా బయటపడుతున్నాయి**



**తిరువూరు జనవరి 04 (వార్త సంధ్య):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా (వీజూహీూ) విభాగంలో చోటు చేసుకున్న రుణాల మంజూరు అక్రమాలు రోజు రోజుకూ వెలుగు లోకి వస్తున్నాయి. పాపాల పుట్టను తవ్వినట్టే, విచారణ మొదలైన కొద్దీ మరిన్ని అవకతవకలు బయట పడుతున్నాయని స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఇప్పటి వరకు అనధికార గ్రూపుల పేరిట మంజూరైన రుణాల మొత్తం సుమారు రూ.17 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కేవలం లబ్ధిదారులే కాకుండా, మెప్మా అధికారులు, సంబంధిత బ్యాంకర్లు, కొంతమంది సీనియర్ డ్వాక్రా లీడర్లు ఆర్థికంగా కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలపై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. అయినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, మెప్మా రుణాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నాడు మున్సిపల్ శాఖ మంత్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ఈ కేసులో పూర్తిస్థాయి విచారణ జరిగితే, ఇంకా ఎన్నో నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## రాష్ట్రస్థాయి పురోహిత అర్చక క్రికెట్ టోర్నమెంట్



**గురజాల ,జనవరి 4 వార్త సంధ్య :** గురజాల పట్టణంలోని శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం రాష్ట్రస్థాయి పురోహిత అర్చక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు గురజాల మండల పురోహిత అర్చక కమిటీ సభ్యులు ఒక ప్రకటన తెలియజేశారు. ఆ ప్రకటనలో ఆరు. ఒకటి .2026 నుండి, పది. ఒకటి. 2026 వరకు, మ్యాచ్ లు జరుగుతున్నవిఅని దీనిలో భాగంగా ఆంధ్ర, తెలంగాణ నుండి టీమ్స్ ఇవ్వొచ్చని తెలియజేశారు. 10 జట్లకు అవకాశం కలదు. ఒక్కొక్కరికి లౌకికులకు అవకాశం కలదు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉంది. 15 మందిని ఆటగాళ్లని టీం లోకి యాడ్ చేసుకోవచ్చు అని తెలియజేశారు. ప్రతి మ్యాచ్ కి బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ కలదు. బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తారని తెలియజేశారు. ఎం పేర్ల నిర్ణయమే తుది నిర్ణయం టీం కెప్టెన్ మాత్రమే మాట్లాడవలెను. అని తెలియజేశారు. ఫస్ట్ ప్రైజ్ 25 వేల రూపాయలు, సెకండ్ ప్రైజ్ 15వేల రూపాయలు అని తెలియజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని మైదానంలో క్రికెట్ ఆట జరుగుతుందని తెలియజేశారు. ఆరో తారీకు మంగళవారం గాంధీ బొమ్మ సెంటర్ నుండి ప్రదర్శనగా బయలుదేరి అమ్మవారి గుడిలో పూజా కార్యక్రమం నిర్వహించుకొని మైదానంలోకి వెళతారని తెలియజేశారు. మైదానంలో ఏ పూల్ బి పూల్ ప్రకారముగా బ్యాచ్ జరుగుతాయని తెలియజేశారు. జెట్లు ఇవ్వాలనుకునేవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసినదిగా కమిటీ కోరారు .6300803570,7995350301. ఈ కార్యక్రమంలో సీనియర్ విలేకరి నారాయణభట్ల సుబ్రహ్మణ్యం, ఆచంట కృష్ణ కుమార్, కె.వి నాగార్జున, ప్రసాదు, చందులూరి సతీష్ కుమార్ శర్మ, కోదాటి చంద్రశేఖర్ శర్మ, ఈవని వెంకట బాబు శర్మ, వెంకట లక్ష్మి శర్మ, సుధాకర శర్మ, కూరపాటి మల్లికార్జున శాస్త్రి, పురోహితులు పాల్గొన్నారు.

# మంథనిలో అలరించిన త్యాగరాజ ఆరాధనోత్సవం

**-- శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర ఆలయంలో**

**129 వ సంగీత విభావరి**

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ తిరుపతయ్య బృందం**





**మంథని జనవరి 4 (వార్త సంధ్య ) :**మంథని పట్టణంలోని శ్రీ శైలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవ కార్యక్రమం వైభవపేతంగా నిర్వహించారు. వరంగల్ కు చెందిన సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ తిరుపతయ్య, ఇతర సంగీత గురువుల ఆధ్వర్యంలో వారి శిష్య బృందం ఆలపించిన శ్రీ త్యాగరాజ కీర్తనలు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. మంథనిలోని ఈ ఆలయంలో నిర్వహించిన మా ఈ 129వ శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవం మాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని మంథని సంగీత కళాశాలలో మృదంగం విద్వాన్సులుగా విధులు నిర్వహిస్తున్న భీమా శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి కనకమాలక్ష్మి మాట్లాడుతూ మంథని మంచి భక్తికి ఆరాధనకు నిలయమని ఈరోజు ఇక్కడ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ ప్రతినిత్యం సప్త హోలు, ఆలయాల్లో ఎక్కాహం, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాస భక్తి కార్యక్రమాలు, శ్రీ మహాలక్ష్మి ఆలయంలో నిర్వహించే కార్తీక మాసం భక్తి కార్యక్రమాలు, శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో నిర్వహించే నవరాత్రి ఉత్సవములు ఈ ప్రాంత భక్తి ప్రవృత్తులకు నిదర్శనం అన్నారు. వరంగల్లోని ఆక్స్ఫర్డ్ హైస్కూల్లో ప్రొఫెసర్ వెంకటరమణ సంగీత ల ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్వాహకులు లోకే శరత్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆలయ నిర్వాహకులు న్యాయవాది లోకే రాధా కిషన్ రావు, లోకే శరత్ లను వారు మొదట సన్మానించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ త్యాగరాజ ఆరాధన ఉత్సవ గాయకుల బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ సంగీత విద్వాంసకులు వి లక్ష్మణాచారి, ఎం సృజన్, షణ్ముఖ ప్రియా, మధులిక, సంతోష్, యజ్ఞంభట్ల లక్ష్మీరాజ్యం, శ్రీరంభట్ల నరహరి, అవధానుల శ్రీనివాస్, రామడుగు శారద, రామడుగు శ్రీనివాస్, గట్టు మాధవి, మారుపాక నిఖిలతో పాటు అవదానుల మధు, రావి కంటి మనోహర్, కాచే జగన్, మహావాది సతీష్ కుమార్, జంబోజి రాజేశం, కొల్లారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంజీవని ఉచిత ఆరోగ్య రధం




**గురజాల, జనవరి 4 వార్త సంధ్య :** గురజాల మండలంలో సంజీవని ఉచిత ఆరోగ్య రధం గురజాల శాసనసభ్యులు ఆశీస్సులతో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం సంజీవని ఉచిత ఆరోగ్య రధంను నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామ పేద ప్రజలు ఉపయోగించుకోవచ్చని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ తెలియజేశారు.

## ఘనంగా ప్రారంభించిన అన్షి దంత వైద్యశాల



**తిరువూరు జనవరి 04 (వార్త సంధ్య) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణ పరిధిలోని స్థానిక బోసుబొమ్మ సెంటర్ ఎస్ బి ఐ ఏ టీ ఎమ్ కాంప్లెక్స్ నందు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మునుపెన్నడూ లేని విధంగా సౌకర్యాలతో దంత వైద్యశాలను డా. జి.సుమన్ ఎమ్ ఎస్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరువూరు డాక్టర్స్ యూనియన్ సెక్రటరీ), దంత వైద్యశాల డాక్టర్ ధరణి దంత చిగుళ్ల స్పెషలిస్ట్ మరియు సెక్టార్2 ఎస్ఐ ఏ. కృష్ణా రెడ్డిలు ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. జి. సుమన్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన దంత వైద్యం, ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా అన్షి దంత వైద్యశాలను ప్రారంభించినట్లు తెలిపారు. స్థానిక ప్రజలు, వైద్యులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి హాజరై వైద్యశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా. ధరణి దంత చిగుళ్ల స్పెషలిస్ట్ మాట్లాడుతూ వారి హాస్పిటల్ లో ఉన్న నూతన టెక్నాలజీ గురించి వివరిస్తూ దంత సమస్యలు ఉన్నవారు ఈ సేవలను వినియోగించుకొవాలని కోరారు.


## తిరువూరు మెప్మా రుణాల వ్యవహారంలో అక్రమాల పరంపర

**తవ్వితే పాములే కాదు అనకొండలు కూడా బయటపడుతున్నాయి**





**తిరువూరు జనవరి 04 (వార్త సంధ్య) :**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా (వీజూహీూ) విభాగంలో చోటుచేసుకున్న రుణాల మంజూరు అక్రమాలు రోజు రోజుకూ వెలుగులోకి వస్తున్నాయి. పాపాల పుట్టను తవ్వినట్టే, విచారణ మొదలైన కొద్దీ మరిన్ని అవకతవకలు బయటపడుతున్నాయని స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది.ప్రాథమిక సమాచారం ప్రకారం, ఇప్పటి వరకు అనధికార గ్రూపుల పేరిట మంజూరైన రుణాల మొత్తం సుమారు రూ.17 కోట్లకు చేరినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో కేవలం లబ్ధిదారులే కాకుండా, మెప్మా అధికారులు, సంబంధిత బ్యాంకర్లు, కొంతమంది సీనియర్ డ్వాక్రా లీడర్లు ఆర్థికంగా కీలక పాత్ర పోషించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలపై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందినట్లు సమాచారం. అయినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో, మెప్మా రుణాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం నాడు మున్సిపల్ శాఖ మంత్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. ఈ కేసులో పూర్తిస్థాయి విచారణ జరిగితే, ఇంకా ఎన్నో నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.


## పలువురుని పరామర్శించిన తన్నీరు నాగేశ్వరరావు

**జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామానికి చెందిన**

**మాడుగుల సురేష్ కుమారుడు చుచ్చేంద్ర,దారెల్లి రజిని,.తుగా వెంకట్,**

**.బలవంతపుఆధాం,.డబ్బాకుపల్లి**



**జగ్గయ్యపేట జనవరి 04 వార్త సంధ్య :** మండలం, జయంతిపురం గ్రామానికి చెందిన షేక్ బాల సైదా ఇటీవల కాలంలో పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వారి నివాసాలలో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన, జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు గారు మరియు స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. అదేవిధంగా డబ్బాకుపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన షేక్ అన్వర్ పాషా కుమారుడు షేక్ గని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జయంతిపురం గ్రామంలో భూక్య కోటి గారి దశ-దిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవికుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు బండి రంజిత్, జడ్పిటిసి ఏసు పోగు దేవమణి శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రదీప్, పెంటేలా నరసింహారావు, సర్పంచ్ లాజర్, మండల యువజన విభాగ అధ్యక్షులు కట్టే నగేష్, కాటేపల్లి రాజేంద్రకుమార్, గుత్తా బొబ్బిలి, మాజీ సొసైటీ అధ్యక్షులు పండగ శ్రీను, మాజీ సర్పంచ్ వడ్డకోప్పల మల్లికార్జునరావు, బాణావతు పాండు, మెగావతు బాలాజీ, భూక్య సైదా, భూక్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం.



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి జనవరి 04(వార్త సంధ్య) :**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో పద్మశాలి సేవా సంఘం భవనంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సామల్ల గోపి , ఉపాధ్యక్షులు ఆడెపు రాము, కోశాధికారి బింగి మురళి, కార్యదర్శి జాప గంగాధర్ , సలహాదారులుగా మచ్చరాజ గంగారం ,స్వర్గం రాజారాం , ఆడెపు గంగాధర్ ,జక్కని పందరి, ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ అధ్యక్షులు భోగరాజు, బైరి గంగాధర్ మధు, శ్రీనివాస్, రాజు మహేష్ ,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లంపల్లిలో దళితులపై అమానుష దాడి

## నిందితులకు అధికారప్రతిపక్ష రాజకీయ అండలు: ప్రజాసంఘాల ఆగ్రహం





**ధర్మవరం( శ్రీ సత్య సాయి జిల్లా) వార్త సంధ్య ప్రతినిధి జనవరి4 :** నియోజకవర్గం తాడిమర్రి మండలం పుల్లంపల్లి గ్రామంలో దళితులపై జరిగిన అమానుష దాడి ఘటనలో అధికార బీజేపీతో పాటు ప్రతిపక్ష వైసీపీ నేతల నిజస్వరూపం బయటపడిందని ప్రజాసంఘాలు, దళిత నాయకులు తీవ్రంగా విమర్శించారు. బాధితులకు న్యాయం చేయాల్సిన బాధ్యతను విస్మరించి, ఇరు పార్టీల నేతలు నిందితులకే అండగా నిలుస్తున్నారని వారు ఆరోపించారు.

ఎమ్మెల్యే సత్యకుమార్ మౌనం బీజేపీ నేతల అండ

నియోజకవర్గ ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ఈ ఘటనపై ఇప్పటివరకు స్పందించకపోవడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని దళిత సంఘాల నాయకులు విమర్శించారు.

"దళితులపై దాడి జరిగితే పరామర్శించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధికి ఉంటుంది. అలాంటిది ఎమ్మెల్యే మౌనం వహించడం అంటే నిందితులకు బీజేపీ శ్రేణులు అండగా నిలుస్తున్నట్టే. సామాజిక న్యాయం అని చెప్పుకుంటూ, దళితులపై దౌర్జన్యం జరిగినా పట్టించుకోకపోవడం బీజేపీ ద్వంద్వనీతికి నిదర్శనం" అని వారు ఆరోపించారు.

**మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వైఖరిపై విమర్శలు**

ఆదివారం వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు బాధితుల ఇంటికి వస్తామని చెప్పినప్పటికీ, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తాడిమర్రి మండలం నర్సింపల్లిలో జరిగిన కార్యక్రమానికి హాజరై, అదే మండలంలోని బాధితుల ఇంటికి రాకుండా నేరుగా నిందితులను కలిశారని నాయకులు విమర్శించారు.

"బాధితులను పరామర్శించకుండా వదిలేయడం దళితులను వెన్నుపోటు పొడవడమే" అని వారు వ్యాఖ్యానించారు.

**వ్యవస్థ వైఫల్యం పోలీస్, ఆసుపత్రులపై ఆరోపణలు**

బాధితులు కేసు నమోదు కోసం స్టేషన్‌కు వెళ్లినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి దాడి రోజు బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులు, 25వ తేదీన ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మళ్లీ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అయితే వారి స్టేట్మెంట్ తీసుకోకుండానే ఆసుపత్రి అధికారులు వారి పేర్లపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఆరోపించారు.

24వ తేదీన ఆర్డీటీ ఆసుపత్రి పోలీసులు సమాచారం ఇచ్చినా, బాధితులకు తిరిగి ఎటువంటి కాల్ రాలేదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం పోలీసులు స్టేట్మెంట్ తీసుకోకుండా, "స్టేషన్‌కు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోండి" అని చెప్పారని వాపోయారు. స్టేషన్‌లో ఎస్ఐ తమ ఫిర్యాదును యథాతథంగా నమోదు చేయకుండా తమకు అనుకూలంగా మార్చారని బాధితులు ఆరోపించారు.

**నిందితులకు రాజకీయ రక్షణ కౌంటర్ కేసులు**

నరేంద్ర, అశోక్, సతీష్, కృష్ణయ్య అనే నిందితులకు అధికార, ప్రతిపక్ష పార్టీల రాజకీయ రక్షణ ఉండటంతోనే పోలీసులు బాధితులపై కౌంటర్ కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్సీ కమిషన్ వరకు పోరాటం

న్యాయం కోసం రాష్ట్ర ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయిస్తామని, దోషులకు శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని బాధితులు స్పష్టం చేశారు.

**కృతజ్ఞతలు**

దాడి అనంతరం తమకు ధైర్యం చెప్పి, అండగా నిలిచిన ప్రజాసంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, వామపక్ష నాయకులకు బాధితులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "రాజకీయ ప్రయోజనాలకంటే మానవత్వమే గొప్పదని నమ్మి మాకు తోడుగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాం" అని వారు పేర్కొన్నారు.

# నిద్రమత్తులో మున్సిపల్,రెవెన్యూ యంత్రాంగం

## ధర్మవరం పట్టణంలో వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున మున్సిపల్ కమర్షియల్ స్థలాలు కబ్జా



**ధర్మవరం( శ్రీ సత్య సాయి జిల్లా ) వార్త సంధ్య ప్రతినిధి** జనవరి4 : మున్సిపల్ రిజర్వ్ స్థలాలలో కమర్షియల్ కాంప్లెక్స్ కట్టి విచ్చలవిడిగా దోపిడి మాకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ,మున్సిపల్ యంత్రాంగం గత వైసిపి ప్రభుత్వం హయాంలో వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున మున్సిపల్ రెవెన్యూ కమర్షియల్ స్థలాలను కబ్జా చేసి కమర్షియల్ బిల్డింగులు కట్టి విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో ఎక్కడపడితే అక్కడ కోట్ల రూపాయలు విలువచేసే మున్సిపల్,రెవెన్యూ స్థలాలను కబ్జా చేశారని వాటిపై ఎన్నిసార్లు మున్సిపల్ రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లిన చర్యలు తీసుకోవడంలో మున్సిపల్,రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని తీవ్రస్థాయిలో తెదేపా నాయకులు మండిపడ్డారు. ఎర్రగుంట సర్కిల్లో గల 626 సర్వేనంబర్ లో మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని పెద్ద ఎత్తున స్థానిక వైసిపి ప్రజా ప్రతినిధి, మరియు కొంతమంది వైసీపీ నాయకులు కబ్జా చేసి నిషేధిత భూమిని తమ అధికార దర్పంతో రిజిస్టర్ చేయించుకుని కమర్షియల్ కాంప్లెక్స్ ను నిర్మించారని తక్షణమే మున్సిపల్ రిజర్వ్‌డ్ స్థలాల్లో నిర్మించిన కమర్షియల్ భవనాలను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం తీసుకోవాలని తెదేపా నాయకులు రెవెన్యూ, మున్సిపల్ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు రెవెన్యూ, మున్సిపల్ రిజర్వ్ స్థలాలను కాపాడడంలో అధికారులు చోద్యం చూస్తున్నారని స్థానిక వైసీపీ నాయకులకు భయపడి చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని తెదేపా నాయకులు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్థసారథినగర్ 25వ వార్డులో స్థానిక ప్రజాప్రతినిధి మున్సిపల్ రిజర్వుడు స్థలాన్ని కబ్జా చేసిన విషయాన్ని మున్సిపల్ అధికారుల దృష్టికి,రెవెన్యూ అధికారుల దృష్టికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి, నారాలోకేష్ బాబు గారి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందని అయితే స్థానికంగా ఉన్నటువంటి అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు తక్షణమే ధర్మవరం పట్టణంలో పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడిన రెవెన్యూ,మున్సిపల్ రిజర్వుడు స్థలాలను వెంటనే స్వాధీన పరచుకోవాలని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. వైయస్సార్సీపీకి చెందిన విషపత్రికలో లేనివి ఉన్నట్లుగాను, ఉన్నవి లేనట్లుగాను వ్రాసి తెలుగుదేశం పార్టీపై బురద చల్లాలని ప్రయత్నిస్తోందని,గత వైసిపి ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు విచ్చలవిడిగా చేసిన కబ్జాలను ప్రజల దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని విష పుత్రిక సాక్షిని తెదేపా నాయకులు ప్రశ్నించారు. తక్షణమే ధర్మవరం నియోజకవర్గంలో కబ్జాలకు గురైౖ వైసీపీ నాయకుల కబంధ హస్తాలలో ఉన్న రెవెన్యూ,మున్సిపల్ రిజర్వ్ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులను డిమాండ్ చేశారు.

# గోంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో తంగడపల్లి శివాలయం టెంపుల్ లో ప్రత్యేక అభిషేకం, అన్నదానం

## శివాలయంలో విశేష అభిషేకం, భక్తులకు బిక్షఅన్నదానం

## గ్రామ పెద్దలు, యువత, భక్తుల పాల్గొనడంతో కార్యక్రమం ఘన విజయం





**చేవెళ్ల,జనవరి 4 (వార్త సంధ్య ):** తంగడపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శివాలయంలో (ఆదివారం) భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ గుంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అత్యంత భక్తి భావంతో జరిగాయి.

ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించగా, ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ బిక్ష ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ యువతను దృష్టిలో ఉంచుకుని అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో భక్తి భావనతో పాటు సేవా దృక్పథం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుంగుపల్లి శ్రీపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండడం నా బాధ్యత. భగవంతుడి ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా మరిన్ని అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తాను. గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు మానవత్వం పెరగాలన్నదే నా లక్ష్యం" అని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమంలో గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# ఎస్సీ ఎస్టీ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ప్రజాసంఘాలు ధ్వజం

## సంక్షేమ పథకాలు కౌంటర్ కేసుల పైన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ధర్నా

## పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది



**వార్త సంధ్య ప్రతినిధి కళ్యాణదుర్గం :** కళ్యాణదుర్గం నియోజవర్గ వ్యాప్తంగా దళిత గిరిజనులు అభివృద్ధిని గాలికి వదిలేసారని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని దళిత కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని గ్రామాలలో దళితులు ఆర్థికంగా సామాజికంగా మౌలికంగా అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పథకాలను అమలు చేయకుండా కాలయాపనతో దళితులను అభివృద్ధికి దూరం చేయాలని ఉద్దేశంతోనే దళిత గిరిజన సంక్షేమ పథకాలు అన్నిటిని నిర్వీరం చేస్తున్నారని చేశారని కూటమి ప్రభుత్వము వచ్చిరెండు సంవత్సరాలు కావస్తున్న ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలలోఒక హామీ కూడా నెరవేర్చలేదని దళిత గిరిజనులను మోసం చేశారని ప్రభుత్వలు ఓట్ల కోసం తప్పుడు వాగ్దానాలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని కౌంటర్ కేసులు వెంటనే ఎత్తు వెయ్యాలని పోలీసులు దళితులకు న్యాయం చేసే విధంగా వ్యవహరించాలని కూటమి ప్రభుత్వం దళిత గిరిజనులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకపోతే మోసం చేస్తే పోరాటాలు చేస్తామని దళిత గిరిజనులను ఇలా ఎంత కాలం మోసం చేస్తారని ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజా సంఘం నాయకులు మాట్లాడటం జరిగిందిఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ జేఏసీ తాలూక అధ్యక్షులు చెలమప్ప మరియు జాకి బృందం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఒంటిమిది గోవిందప్ప దుద్దుకుంట తిమ్మరాజు జాకీ ఎస్సీ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు గంగాధర మా కోడికి గంగాధర వన్నూరుస్వామి యనకల్లు మైలారప్ప తిప్పేస్వామి లక్ష్మంపల్లి తిప్పేస్వామి గ్రామ దళితులు పాల్గొన్నారు

# కృష్ణవేణి టాలెంట్ పబ్లిక్ స్కూల్‌కు జాతీయ గౌరవం

## విజేతలను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




జగ్గయ్యపేట జనవరి 04 వార్త సంధ్య : జగ్గయ్యపేటకు చెందిన కృష్ణవేణి టాలెంట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభకు నిదర్శనంగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జాతీయ రికార్డు సాధించి ఘనవిజయం అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించిన విద్యార్థులను గౌరవ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తమ నివాసంలో ఘనంగా సత్కరించారు. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిష్టాత్మక విజయాన్ని సాధించడం పాఠశాలకే కాకుండా జగ్గయ్యపేట నియోజకవర్గానికి గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, అంకితభావం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన అభినందించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో జాతీయ రికార్డు సాధించిన కూ. మానుస్రి, నాగుబండి రోహిత్ కంచర్ల జ్యోశ్రీత్, కె. ఉమా మహేశ్వరి మరియు ఎస్‌డీ. ఫయాజ్ లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ విజయం వెనుక కీలక పాత్ర పోషించిన కృష్ణవేణి టాలెంట్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ఖాజా హాలిముద్దీన్ , ప్రిన్సిపల్ ఎన్. ఎడుకొండలు , కరాటే మాస్టర్ షేక్ మీరా షరీఫ్ మరియు పి. విజయ్ కుమార్ విద్యార్థులను సరైన మార్గంలో తీర్చిదిద్దారని ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. చదువుతో పాటు క్రీడలు, యోగా, కరాటే వంటి శారీరకమానసిక వికాసానికి దోహదపడే కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి విజయాలు మరెన్నో మంది విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని విజేతలను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా కృష్ణవేణి టాలెంట్ పబ్లిక్ స్కూల్ నుంచి మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షించారు.

# గోగులపాడు వెళ్లే రహ దారిలోరైల్వే అండర్ పాస్ క్రింద నీళ్లు నిలిచి ఉన్నవి



**గురజాల, జనవరి 4 వార్త సంధ్య :** గురజాల మండలంలోని గోగులపాడు వెళ్లే రహదారిలో రైల్వే బ్రిడ్జి కింద అండర్పాస్ లో నీరు నిలిచి ఉన్నవని ప్రయాణికులు, వాహనదారులు, ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలం వస్తే వాహనదారులు రాకపోకలు కూడా అంతరాయం కలుగుతుందని వాహనదారులు అంటున్నారు. అండర్పాస్ కింద ధోని కూడా నిర్మించారు. ఆ దొనె ఎత్తు ఉండటం వల్ల కింద ఉన్న నీరు ధోనెలోకి వెళ్లకుండా అండర్పాస్ కిందనే నీళ్లు నిల్వ ఉంటుందని ప్రజలు అంటున్నారు .దీనివలన ప్రజలు కు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తక్షణమే ప్రభుత్వ అధికారులు చర్య తీసుకోవాలని ప్రయాణికులుకు , వాహనదారులకు కోరుకుంటున్నారు

# గాంధీ బొమ్మ ప్రాంతంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి..!



**గురజాల, జనవరి 4 వార్త సంధ్య :** గురజాలలో మెయిన్ బజార్ గాంధీ బొమ్మ ప్రాంతం గుర్తింపు పొందింది. ఈ ప్రాంతం నాటి రోజుల నుండి వ్యాపార కేంద్రంగా ప్రసిద్ధి పొందింది. ఇక్కడ కిరాణా, క్లాత్ మర్చంట్, టిఫిన్ సెంటర్లు, కూరగాయల దుకాణాలు ఉన్నాయి. గ్రామాల ప్రజలు కొనుగోలు నిమిత్తం గాంధీ బొమ్మ ప్రాంతానికి వస్తుంటారు. అయితే ప్రధానంగా ఇక్కడ ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్య సంవత్సరాల కాలం నుండి వెంటాడుతుంది. ఈ ప్రాంతంలో మండల పరిషత్ ( హిందూ) ప్రభుత్వ పాఠశాల, ఉర్దూ పాఠశాల, ఆంజనేయ స్వామి దేవాలయం, వాసవి మాత దేవాలయం,పీర్ల చావడి నెలకొన్నాయి. పాఠశాల, పీర్ల చావిడి వద్ద ఖాళీ స్థలం ఉన్నది. ఈ స్థలంలో వ్యర్థ పదార్థాలు వేయడంతోపాటు మూత్రశాలగా మార్చారు. అయితే ఇటీవల కాలంలో మట్టితో కూడిన స్థలాన్ని సిమెంట్ రోడ్డు గా మార్చారు. నగర పంచాయతీ ఆధ్వర్యంలో వ్యర్థ పదార్థాలు, మూత్రం పోయడం నిషేధమంటూ ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేశారు. అయినా పట్టించుకున్న దాఖలాలు కనబడడం లేదు. ఈ నేపథ్యంలో సదరు స్థలంలో ప్రజా మరుగుదొడ్ల నిర్మాణం ఆవశ్యకత ఏర్పడింది. మరుగుదొడ్ల ఏర్పాటు వల్ల గ్రామాల నుండి వచ్చు ప్రజలు, మహిళలకు ఇబ్బందులు తీరుతాయి . ఈ దిశగా నగర పంచాయతీ చర్యలు చేపడతారని ప్రజానీకం కోరుతుంది.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు కార్యకర్తలు



**గురజాల, జనవరి 4 వార్త సంధ్య :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ ఇ సి) మెంబర్ కొమ్మినేని వెంకటేశ్వర్లు (కెవి) ని కలసి ఆదివారంనూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలు. అనంతరం కేక్ కట్ చేశారు.

# రాంగ్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు : యంవిఐ రాజు




**జగ్గయ్యపేట జనవరి 04 వార్త సంధ్య :** 37 వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా జగ్గయ్యపేట రవాణా శాఖ అధికారి యంవిఐ రాజు పట్టణంలో కోదాడ రోడ్డు యన్.యస్.పి కాలనీ,చిల్లకల్లు జాతీయ రహదారి టోల్ గేట్ వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట రవాణా శాఖ అధికారి యంవిఐ రాజు వాహనదారులతో మాట్లాడుతూ వాహనాలను రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేయడం,కారులో ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్టు పెట్టకపోవడం,ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేయడం మూలానా ప్రమాదాలు జరుగుతున్నాయని,దీని మూలంగా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు సిగ్నల్స్ ని, రోడ్డు భద్రతను పాటించాలని ఆయన వాహనదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు వాహనదారులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును అందించడమే మా లక్ష్యం..

## యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరామ్.



**ధర్మవరం( శ్రీ సత్య సాయి జిల్లా ) వార్త సంధ్య ప్రతినిధి జనవరి4 :** పేద ప్రజలకు కంటి వెలుగును అందించడమే మా లక్ష్యము అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం ట్రెజరర్ వెంకట నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ( వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల) ఆవరణములో ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరమును నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వందల సంఖ్యలో పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడం మాకెంతో తృప్తిని, సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు గూండా నారాయణస్వామి జ్ఞాపకార్థం భార్య గూండా నాగలక్ష్మి కుమారుడు గూండా నాగరాజు, కోడలు గుండా అరుణ వారి కుటుంబ సభ్యులు (సిద్ధి రాజేష్ సిల్క్స్ ధర్మవరం) వ్యవహరించడం పట్ల వారు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కంటి శుక్లములు ఉన్నా వారిని పరీక్షించి ఆపరేషన్కు అర్హులైన వారిని అదే రోజున ధర్మారం నుండి బెంగళూరుకు ప్రత్యేక బస్సు నందు తీసుకుని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఆపరేషన్, ఉచిత వసతి, ఉచితంగా అద్దాలు కూడా పంపిణీ చేయబడునని తెలిపారు. ఈ శిబిరంలో 80 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో వైద్యులు పరీక్షించి 38 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో రాధాకృష్ణ, క్యాంపు చైర్మన్ కోటేశ్వరరావు, చాంద్ భాషా, పోలా ప్రభాకర్, సత్రశాల మల్లికార్జున, గర్రె రమేష్ బాబు, సుంకు సుకుమార్, కౌన్సిలర్ కేతా లోకేష్, ఓవి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విన్నర్స్ కోచింగ్ సెంటర్ కు గోడ గడియారాన్ని వితరణగా ఇచ్చిన కామెడీ స్టార్ ఫజల్ భాయ్.....!



**తిరువూరు జనవరి 04 (వార్త సంధ్య) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణ పరిధిలోని బోసు బొమ్మ సెంటర్ విన్నర్స్ కాంపిటేటివ్ కోచింగ్ సెంటర్ కు అత్యాధునికమైన మంచి గోడ గడియారాన్ని డైరెక్టర్ జి. రాంబాబుకి వితరణగా అందజేసిన తిరువూరు కామెడీ స్టార్ ఫజల్ భాయ్... ఈ కార్యక్రమంలో సమైక్య ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు మర్సకట్ల దిలీప్, ఎంపీటీసీ ఎంపీటీసీ కంచపోగు గోపాలకృష్ణ పాల్గొన్నారు....

# మఠం శివాలయంలో ఉపపీఠ శిలాన్యాస మహోత్సవం



**జగ్గయ్యపేట జనవరి04 (వార్త సంధ్య ప్రతినిధి) :పట్టణంలో**ని పాలేటినది తీరంలో పునర్నిర్మాణం జరుగుతున్న శివపంచాయతన దేవాలయంలో మఠం శివాలయం కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉపపీఠ శిలాన్యాస మహోత్సవం జరిగింది. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగద్గురువులు కాంచీ కామకోటి పీఠాధీశ్వరులు ,జగద్గురువులు శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి,సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ మహాస్వాముల దివ్య అనుగ్రహముతో, సంపూర్ణ కృష్ణ శిలతో సర్వతోభద్ర విధానంలో పునర్నిర్మాణం జరుగుతున్న ఈ దేవాలయానికి ఉపపీఠ శిలాన్యాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర వైదిక కార్యక్రమాలన్నీ కంచిపీఠ ఆస్థాన సిద్ధాంతి,వారి వైదిక బృందం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. పెద్ద సంఖ్యలో భక్తజనులు పాల్గొన్నారు..

వార్త సంధ్య
RNI TGTEL/25/A5065



# సహారా ఎస్టేట్స్‌లో ముగ్గుల పోటీలో పాల్గొన్న జి.హెచ్.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి,వార్త సంధ్య, జనవరి 04:** : మన్సూరాబాద్ డివిజన్ సహారా ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జి.హెచ్.ఎం.సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొని పోటీదారులను ప్రోత్సహించారు.

**ముగ్గుల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి:-**

మొదటి ప్రైజ్ శిరీష లావణ్య, రెండో ప్రైజ్ నిత్యా, మూడో ప్రైజ్ దివ్య వారికి బహుమతులు అందజేశామన్నారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు (కన్సోలేషన్ ప్రైజులు) అందజేశామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..ముగ్గుల పోటీలో కాలనీ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. సంప్రదాయ పండుగ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా మహిళలు అందంగా మిగులు వేసి కార్యక్రమాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. తెలుగు సంప్రదాయం, సంస్కృతి, కుటుంబ విలువలను నిలబెట్టే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను,ఆనందాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ముఖ్యంగా మహిళల సృజనాత్మకతకు వేదికగా నిలిచే ఈ తరహా కార్యక్రమాలు ప్రశంసనీయం అని కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు, కాలనీ వాసుల మధ్య స్నేహభావం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సహారా ఎస్టేట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోరిశెట్టి సంతోష్ కుమార్,సహారా ఎస్టేట్స్ అసోసియేషన్ సభ్యులు సయ్యద్ జానీ,సుదర్శన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,మంజుల,సరోజినీ,లక్ష్మీ సీనియర్ సిటిజన్ మెంబర్ ఆది నారాయణ రెడ్డి,ప్రసాద రావు,ప్రకాష్, వేంకటాద్రి, కాలనీ వాసులు మరయు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 1 కోటి 84 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రతినిధి,వార్త సంధ్య, జనవరి 04:** :హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధి వినాయక కాలనీలో దశలవారీగా సుమారు 1 కోటి 84 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం మరియు భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిద్ధి వినాయక కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ,కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు కాలనీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేశారని ప్రశంసించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వారి పాలనలో సిద్ధి వినాయక కాలనీ అభివృద్ధి చెందిందని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందిన కార్పొరేటర్ ని శాలువతో ఘనంగా సత్కరించి, రానున్న రోజుల్లో వారు రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ,హయత్ నగర్ డివిజన్‌లోని ప్రతి కాలనీ అభివృద్ధి చేయడం తన ప్రధాన బాధ్యతని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా డివిజన్ ప్రజల ఆశీర్వాదాలతో నిరంతరాయంగా అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.



ప్రస్తుతం తమ పదవీకాలానికి కేవలం ఒక నెల మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, సిద్ధి వినాయక కాలనీలో మిగిలి ఉన్న వీధుల్లో కూడా సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.అదేవిధంగా సిద్ధి వినాయక కాలనీ పరిసర ప్రాంతాలైన దత్తాత్రేయ కాలనీ, వసంత్ నగర్ కాలనీ, కోలన్ శివ రెడ్డి పరిసర కాలనీలకు ఎన్నో ఏళ్లుగా ఎదురవుతున్న భూగర్భ డ్రైనేజ్ అవుట్‌లెట్ సమస్యపై వివరించారు. మదర్ డైరీ పరిధిలోని పైప్‌లైన్ ద్వారానే అవుట్ కలపాల్సిన పరిస్థితి ఉండగా, గతంలో ఎందరో ఎన్నో ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలిపారు. ఈ సమస్యను మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి తెలియజేయగానే, ఆయన స్వయంగా మదర్ డైరీ యాజమాన్యంతో చర్చించి, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపి అక్కడే కూర్చుని మరి భూగర్భ డ్రైనేజ్ పైప్‌లైన్ అవుట్‌లెట్ కలిపేలా చర్యలు తీసుకున్నారని కాలనీవాసులు గుర్తు చేశారు.ఈ విధంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, బిజెపి సీనియర్ నాయకులు కుంట్లూర్ వెంకటేష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప,బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్,నాయకులు సంఘీ అశోక్, కాలనీ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాని, రాజాశేఖర్, వీరేష్, రామ్ బాబు,రెడ్డి, శ్రీనివాస్, అమిత్, రమణ, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ లిఫ్ట్ పనులు

**రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఏపీ**

**రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమన్న ఏపీ ప్రభుత్వం**

**జగన్ హయాంలో అనుమతులు లేకుండారాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు పనులు**

**ఏపీ నీటి హక్కులు, సీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ఉండబోదన్న ఏపీ**



తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ సర్కార్ తప్పుబట్టింది. తన విన్నపం మేరకు, తనపై గౌరవంతో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ నిలిపి వేశారని తెలంగాణ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం అని తెలిపింది.జగన్ హయాంలో ఎటువంటి అనుమతులు లేకుండా నాటి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టిందని వెల్లడించింది. సీమకు రోజుకు 3 టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా జగన్ పనులు చేపట్టారని, నాటి సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిన విషయాన్ని గుర్తు చేసింది.కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటి సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిందని తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనుల నిలిపివేయాలని 2020లోనే ఎన్జీటి, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చాయని స్పష్టం చేసింది. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రం ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని వెల్లడించింది.చంద్రబాబు కేంద్రంగా తెలంగాణ రాజకీయాలు నడుపుతూ ఆ రాష్ట్రంలోని అధికార, విపక్షలు లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించింది. ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదని కూటమి ప్రభుత్వం తేల్చిచెప్పింది. రాయలసీమ లిఫ్ట్ ప్రారంభించిన విధానం, అనుమతులు, పనుల నిలిపివేతపై ఆధారాలతో వాస్తవాలు బయటపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు సమాచారం. మీడియా సమావేశం ద్వారా ఇరిగేషన్ మంత్రి రామానాయుడు ఆధారాలు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది.మరోవైపు గతంలో రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా నది నీటిని రాయలసీమకు తరలించేందుకు నిర్మిస్తున్న రాయలసీమ ఎత్తిపోతల పథకానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతులు నిరాకరించింది. గతంలో నిర్వహించిన సమావేశంలో ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ ప్రాజెక్టు అనుమతుల దరఖాస్తుపై ఆక్షపణ వ్యక్తం చేసింది. ఈ మేరకు విడుదల చేసిన ఈఏసీ మినిట్స్‌లో పలు అంశాలను సైతం పేర్కొంది.ఎన్జీటీ ఉత్తర్వులపై ఈఏసీ: తెలంగాణకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో దాఖలు చేసిన కేసులో ఎన్జీటీ ఉత్తర్వులు పైనా ఈఏసీ చర్చించింది. పర్యావరణ అనుమతులకు దరఖాస్తు చేసే ముందు ప్రాజెక్టు ప్రాంతంలో ఎలాంటి పనులు చేపట్టలేదని ప్రమాణ పత్రం దాఖలు చేయాలంది. అనుమతులు పొందాలి అంటే ప్రాజెక్టు పూర్వస్థితితో దరఖాస్తు చేసుకోవచ్చంది.రోజుకు 3 టీఎంసీలు : శ్రీశైలం జలాశయం నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. శ్రీశైలం జలాశయం నుంచి తాగునీటి అవసరాలకు 797 అడుగల స్థాయి నుంచి నీటిని ఎత్తిపోసేలా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని చేపట్టారు. ఆ జలాలలను పోతిరెడ్డి పాడు దిగువన శ్రీశైలం కుడి ప్రధాన కాలువలో పోసి అక్కడి నుంచి చెన్నైకి తాగునీటి సరఫరాతో పాటు ఇతర పథకాల ద్వారా తరలించాలి అనేది ప్రభుత్వ లక్ష్యం. ఈ పథకం నిర్మాణంపై జాతీయ హరిత ట్రిబ్యునల్, చైన్నైలో కేసు కూడా దాఖలైంది.అనుమతులు లేకుండా: ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం కూడా ఇంప్లీడ్ అయింది. దీనిపై ఎన్జీటీ ఆదేశాల మేరకు కేంద్ర కమిటీ ఏర్పాటు అయింది. డీపీఆర్ రూపొందించే స్థాయి కన్నా ఎక్కువ పనులు జరిగాయని, పర్యావరణ అనుమతులు లేకుండా చేస్తున్నారు అంటూ కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. ప్రాజెక్టులో తొలిదశకు పర్యావరణ అనుమతులు అవసరం లేదని ఏపీ పేర్కొంటూ 2వ దశ అనుమతులకు దరఖాస్తు చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది.

# ఏఐ గ్రోక్‌పై కేంద్రం సీరియస్

**72 గంటల గడువు**

**ః గ్రోక్ః ఏఐతో అశ్లీల కంటెంట్**

**వ్యాప్తిపై కేంద్రం సీరియస్**

**ఎలాన్ మస్క్ ఃఎక్స్ః యాజమాన్యానికి 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం**

**చట్టవిరుద్ధ కంటెంట్‌ను తొలగిస్తున్నామని స్పష్టం చేసిన ఎక్స్**

**నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**స్థానిక ప్రభుత్వాలతో కలిసి పని చేస్తామన్న యాజమాన్యం**




సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఃఎక్స్ః (ట్విట్టర్)కు భారత ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎక్స్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ఃగ్రోక్ః ద్వారా అశ్లీల, అసభ్యకర కంటెంట్ సృష్టి, వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించింది. దీనిపై 72 గంటల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది.ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఃగ్రోక్ః లేదా ఎక్స్‌ఏఐకి చెందిన ఇతర సర్వీసులను దుర్వినియోగం చేసి అశ్లీల, నగ్న, అసభ్యకరమైన కంటెంట్‌ను హోస్ట్ చేయడం, ప్రచురించడం, షేర్ చేయడం వంటివి జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ నోటీసులో పేర్కొంది.కేంద్రం ఆదేశాలపై ఎలాన్ మస్క్‌కు చెందిన ఃఎక్స్ కార్ప్ః ఆదివారం స్పందించింది. తమ ప్లాట్‌ఫామ్‌పై చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు, ముఖ్యంగా చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (జూఎావీ)కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటూనే ఉన్నామని తెలిపింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని ఃఎక్స్ సేఫ్టీః విభాగం వెల్లడించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కోసం ఃగ్రోక్ఃను వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని మస్క్ చేసిన పోస్టుకు ఃఎక్స్ సేఫ్టీః బదులిచ్చింది.నిబంధనలు పాటించని పక్షంలో ఐటీ చట్టం,బీఎన్ఎస్, ఇతర చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్రం హెచ్చరించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కాకుండా ఃగ్రోక్ః సాంకేతిక, పాలనాపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను సమగ్రంగా సమీక్షించాలని కూడా ఎక్స్‌ను ఆదేశించింది. ఆదేశాలను పాటించకపోతే ఐటీ చట్టంలోని సెక్షన్ 79 కింద లభించే ఃసేఫ్ హార్బర్ః రక్షణను కోల్పోవాల్సి వస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# చెన్నకేశవ స్వామి ఆలయంలో సుదర్శన హోమం



**జగ్గయ్యపేట జనవరి04 (వార్త సంధ్య ప్రతినిధి) :** పట్టణంలోని శ్రీ భూ గోదా సమేత చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ఆదివారం సుదర్శన లక్ష్మీ నారాయణ హోమం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ఆలయంలో శ్రీ వైష్ణవుల మంత్రోచ్ఛారణల నడుమ అర్చకులు విశేష అర్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా నిర్వహించిన హోమం లో దంపతులు పాల్గొన్నారు. ఆగమ శాస్త్ర ప్రకారం సుదర్శన లక్ష్మీనారాయణ హోమాన్ని చేసి అనంతరం మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు.హోమంలో ఆకుల స్వాతి కుమార్, పువ్వాడ పార్థసారథి, పొందుగుల నాగభూషణం, చారుగుండ్ల రాజేశ్వరరావు, ఆకుల సంపత్ కుమార్, దేవరశెట్టి శ్రీనివాసరావు, అల్లి రవిచంద్ దంపతులు పాల్గొన్నారు. ఆలయంలో జరిగిన పూజలు హోమాధి కార్యక్రమాలలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# మచిలీపట్నంలో తాగుబోతులకు పోలీసుల పన్షిమ్మెంట్

**నడి రోడ్డుపై నడిపించుకుంటూ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లిన పోలీసులు**

**గత రాత్రి గణేష్ భవన్ పై వీరంగం సృష్టించిన తాగుబోతులు**



**కృష్ణాజిల్లా బ్యూరో జనవరి 04 వార్త సంధ్య :** జిల్లా పరిధిలోని,మద్యం మత్తులో పాదచారులపై దాడికి పాల్పడటమే కాకుండా సమీపంలోని సిటీ కేబుల్ ఆఫీస్ పై దాడికి పాల్పడిన తాగుబోతులు దీన్ని సీరియస్ గా తీసుకున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు.ఎస్పీ ఆదేశాల మేరకు దాడికి పాల్పడిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న ఆర్ పేట సీఐ యేసుబాబు నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ పోలీస్ స్టేషన్ కు తరలించిన సీఐ.సిటీ కేబుల్ నుండి కోనేరుసెంటర్ మీదుగా పోలీస్ స్టేషన్ కు తరలింపునిందితుల స్వస్థలమైన బలరామునిపేటలో కూడా రోడ్డుపై నడిపించిన పోలీసులు,రౌడీమూకలు, తాగుబోతులు, గంజాయి బ్యాచ్ కు ఓ హెచ్చరికగా ఇటువంటి పనిష్మెంట్ ఇచ్చామని మీడియాకు తెలిపిన సీఐ యేసుబాబు.నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపిన సీఐ యేసుబాబులి

# గిరిజన లంబాడి సర్పంచ్‌ల సన్మానానికి ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కు ఆహ్వానం



**కొత్తగూడెం, జనవరి 12 (వార్త సంధ్య):** గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జి ఎల్ ఎస్ జెఏసి) ఆధ్వర్యంలో ఈ నెల 12-01-2026 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను జి ఎల్ ఎస్ జెఏసి చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలోని బృందం మర్యాదపూర్వకంగా ఆహ్వానించింది. ఈ సందర్భంగా జి ఎల్ ఎస్ జెఏసి నేతలు ఎమ్మెల్యే గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ జి ఎల్ ఎస్ జెఏసి చైర్మన్ బానోత్ రమేష్ నాయక్ న్యాయవాది, జి ఎల్ ఎస్ జెఏసి సెక్రటరీ జనరల్ లావుడ్య ప్రసాద్ నాయక్ వైస్ చైర్మన్ మాళోత్ బిచ్చ నాయక్ టీజీ టి టి ఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాంకుడోత్ రమేష్ బాబు టీజీ టి టి ఫ్ గౌరవ అధ్యక్షులు గూగులోత్ కృష్ణ, రామ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం





భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 4 (వార్త సంధ్య): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు జిల్లా ధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు అధ్యక్షతన జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ నాయకురాలు, అలాగే అన్నపురెడ్డిపల్లి మాజీ ఎంపీపీ శ్రీమతి సున్నం లలిత గారు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారు మాట్లాడుతూ, జనవరి 7, 2026 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి మాజీ మంత్రి కేటీఆర్ గారు పర్యటనకు రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ సమస్యలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్‌ల విషయాలు, వారికి ఇవ్వాల్సిన మార్గదర్శకాలు, అలాగే పార్టీ కార్యక్రమాల్లో నాయకులు చురుకుగా పాల్గొనాల్సిన అంశాలపై సమగ్రంగా చర్చ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల నుంచి ముఖ్య నాయకులు పాల్గొని, పార్టీ కార్యక్రమాల విజయవంతానికి తమ సంపూర్ణ సహకారం అందించనున్నట్లు తెలిపారు.

# ముగ్గుల పోటీల్లో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి,వార్త సంధ్య, జనవరి 04:** : సంక్రాంతి పండుగ సంబారాల్లో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వివేకానంద బస్ స్టాప్ వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీల్లో భాగంగా ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ ముందస్తుగా తెలుగు రాష్ట్రా ప్రజలకు భోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లేలా ఆనందంగా గడపాలని కోరారు.ప్రజలంత సంతోషంగా ఈ పండుగ జరుపుకోవాలని అన్నారు.ప్రతి ఇంటా సుఖశాంతులు,సౌభ్రాతృత్వం,సౌభాగ్యం వెల్లివిరియాలని కోరారు.అనంతరం బహుమతులు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు బిచేనేపల్లి వెంకటేశ్వరరావు,రమేష్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు శ్రీశైలంయాదవ్,రమణారెడ్డి,యాద శంకర్,ప్రతీక్,రవీందర్ రెడ్డి,వీక్కీ ప్రదీప్, విజయలక్ష్మి, భాస్కర్, మోహన్,కృష్ణరెడ్డి మరియు పెద్దఎత్తున మహిళలు,చిన్నారులు పాల్గొన్నారు.

# మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ మహోత్సవానికి హాజరైన బి.యన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, వార్త సంధ్య, జనవరి 04:** : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీలో మాదుగుల రవి గంట స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మరియు ఇరుముడి పూజ మహోత్సవానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆ అయ్యప్ప స్వామి దివ్య ఆశీస్సులను పొందడం జరిగింది.అనంతరం పూజా కార్యక్రమం వద్ద ఏర్పాటుచేసిన స్వామి వివేకానంద బ్లడ్ బ్యాంక్ వారి రక్తదాన శిబిరం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం మరియు డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, విఠల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# మౌలికం వృద్ధి సున్నా.. అక్టోబర్‌లో పడకేసిన కీలక రంగాలు




గత నెల దేశీయ మౌలిక రంగంలో వృద్ధిరేటు సున్నాకు పరిమితమైంది. గడిచిన 14 నెలల్లో 8 కీలక రంగాల పనితీరు ఇంత అధ్వానంగా ఉండటం ఇదే తొలిసారి. గురువారం విడుదలైన కేంద్ర గణాంకాల్లో అక్టోబర్‌లో కోర్ ఇండస్ట్రీస్ గ్రోత్ జీరో అని తేలింది. గడిచిన 14 నెలల్లో అత్యంత బలహీనంగత నెల దేశీయ మౌలిక రంగంలో వృద్ధిరేటు సున్నాకు పరిమితమైంది. గడిచిన 14 నెలల్లో 8 కీలక రంగాల పనితీరు ఇంత అధ్వానంగా ఉండటం ఇదే తొలిసారి. గురువారం విడుదలైన కేంద్ర గణాంకాల్లో అక్టోబర్‌లో కోర్ ఇండస్ట్రీస్ గ్రోత్ జీరో అని తేలింది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు రంగాల్లో ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఉత్పాదకత వృద్ధిరేటు 3.3 శాతంగా ఉన్నది. అంతకుముందు నెల ఆగస్టులోనైతే 6.5 శాతంగా నమోదైంది. కానీ అక్టోబర్‌లో మాత్రం సున్నాకు దిగజారింది. ఈ నేపథ్యంలో గత ఏడాది ఆగస్టు తర్వాత కీలక రంగాల్లో ఇదే అత్యంత పేలవమైన ప్రదర్శనగా నిలిచింది. నాడు మైనస్ 1.5 శాతంగా ఉన్నది.మళ్లీ ఆ తర్వాత ఇప్పుడే ఆ స్థాయికి వృద్ధిరేటు క్షీణించింది. ఇక నిరుడు అక్టోబర్‌లో 3.8 శాతంగా వృద్ధి కనిపించింది. ఈసారి వార్షిక ప్రాతిపదికన బొగ్గు ఉత్పత్తి 8.5 శాతం, విద్యుదుత్పత్తి 7.6 శాతం, సహజ వాయువు ఉత్పత్తి 5 శాతం, ముడి చమురు ఉత్పత్తి 1.2 శాతం చొప్పున పతనమైపోయింది. దీంతో పెట్రోలియం రిఫైనరీ ఉత్పాదకత 4.6 శాతం, ఎరువుల ఉత్పత్తి 7.4 శాతం, ఉక్కు తయారీ 6.7 శాతం, సిమెంట్ తయారీ 5.3 శాతం చొప్పున పెరిగినా సూచీ నిలబడలేకపోయింది.ఈ ఏప్రిల్-అక్టోబర్ వృద్ధిరేటు కూడా 2.5 శాతంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. నిరుడు 4.3 శాతంగా ఉండటం గమనార్హం. ఏదిఏమైనా దేశీయంగా మొత్తం పారిశ్రామికోత్పత్తిలో ఈ 8 కీలక రంగాల వాటానే 40.27 శాతంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో దేశ జీడీపీకి ఇది గట్టి దెబ్బగానే ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారిప్పుడు.

# 3000 జీఎస్టీ సంబంధిత ఫిర్యాదులు అందాయ్?: నిధి ఖరే




జీఎస్టీ 2.0 అమలు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్?)కు 3000 ఫిర్యాదులు వచ్చాయని వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే సోమవారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 సంస్కరణలు తీసుకువచ్చి పన్ను రేట్లు తగ్గించిన విషయం తెలిసిందే."మాకు ఇప్పటి వరకు వినియోగదారుల నుంచి 3000 ఫిర్యాదులు వచ్చాయి. తగు పరిష్కారం కోసం, మేము వాటిని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్‌కు పంపుతున్నాం. తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రయోజనాలను బదిలీ చేయకుండా, వినియోగదారులను తప్పుదారి పట్టించే డిస్కౌంట్ పద్ధతులు ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వాటిని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వశాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది. అంతేకాదు వివిధ రంగాల నుంచి వస్తున్న ఫిర్యాదుల గురించి స్పష్టంగా తెలుసుకునేందుకు కృత్రిమ మేధస్సు (ఏఐ), చాట్‌బాట్ టెక్నాలజీని ఉపయోగిస్తోంది." నిధి ఖరే, కన్స్యూమర్ అఫైర్స్ సెక్రటరీజీఎస్టీ 2.0 సంస్కరణలు చేపట్టి ప్రభుత్వం అనేక వస్తు, సేవలపై పన్నుల భారం తగ్గించింది. ముఖ్యంగా సామాన్య జీవులపై పన్నుల భారం తగ్గించే ప్రయత్నం చేసింది. అయితే రిటైలర్లు జీఎస్?టీ రేటు తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు పూర్తిగా బదిలీ చేయకుండా మోసగించే అవకాశం ఉందనే ఆందోళనల నేపథ్యంలో ఫిర్యాదులు స్వీకరించే విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. ఇది జీఎస్టీ 2.0 అమలును పర్యవేక్షించే వ్యవస్థలను బలోపేతం చేసింది.రేట్లు తగ్గించలేదని ఫిర్యాదులు!సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ 2.0 సంస్కరణలు అమలులోకి వచ్చాయి. ఒకప్పుడు ఉన్న 5, 12, 18, 28 శాతం శ్లాబుల స్థానంలో ఇప్పుడు 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే ఉంచారు. కేవలం కొన్నింటిని మాత్రమే 40 శాతం పన్ను బ్రాకెట్‌లో ఉంచారు. దీని వల్ల రోజువారీ వినియోగ వస్తువుల్లో దాదాపు 99 శాతం వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. అయితే ఇప్పటికీ కొన్ని ఈ-కామర్స్ సంస్థలు జీఎస్టీ 2.0కు అనుగుణంగా ధరలు తగ్గించలేదని ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై స్పందించిన కేంద్రం, ప్రస్తుతం యాంటీ-ప్రోఫెటీరింగ్ మెకానిజంను ప్రారంభించలేదని స్పష్టం చేసింది. కానీ మార్కెట్ ధోరణులను చాలా నిశితంగా తాము పరిశీలిస్తున్నామని స్పష్టం చేసింది. మరోవైపు జీఎస్టీ 2.0 అమలులోకి వచ్చాక, చాలా సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గిస్తున్నట్లు స్వచ్ఛందంగా ప్రకటించాయి. దీని వల్ల వినియోగదారులకు ఆర్థికంగా మేలు చేకూరనుందని తెలిపాయి.

# విమానాల్లో పవర్ బ్యాంక్‌లు వాడుతున్నారా?

**అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి!**

**విమానాల్లో పవర్ బ్యాంక్‌తో ఛార్జింగ్ పెట్టడంపై డీజీసీఏ నిషేధం**

**లిథియం బ్యాటరీల వల్ల అగ్నిప్రమాదాల ముప్పు పెరగడంతో కొత్త నిబంధనలు**

**పవర్ బ్యాంక్‌లను కేవలం హ్యాండ్ బ్యాగేజీలో మాత్రమే అనుమతించాలని స్పష్టీకణ**

**భద్రతా చర్యలు, సిబ్బంది శిక్షణపై ఎయిర్‌లైన్స్‌కు స్పష్టమైన ఆదేశాలు**

**పరికరం నుంచి పొగ వస్తే వెంటనే చెప్పాలని ప్రయాణికులకు సూచన**

విమాన ప్రయాణాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై విమానాల్లో ప్రయాణిస్తున్నప్పుడు పవర్ బ్యాంక్‌లను ఉపయోగించి ఫోన్లు గానీ, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను గానీ ఛార్జ్ చేయడాన్ని పూర్తిగా నిషేధించింది. విమానంలోని సీటు పవర్ అవుట్‌లెట్‌ల ద్వారా కూడా పవర్ బ్యాంక్‌లను ఛార్జ్ చేయకూడదని స్పష్టం చేసింది. ఈ మేరకు ఃడేంజరస్ గూడ్స్ అడ్వైజరీ సర్క్యులర్ః పేరుతో నవంబర్‌లో కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది.ప్రపంచవ్యాప్తంగా లిథియం బ్యాటరీల వల్ల విమానాల్లో అగ్నిప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో డీజీసీఏ ఈ చర్యలు చేపట్టింది. లిథియం బ్యాటరీలతో కూడిన పవర్ బ్యాంకులు, ఇతర పోర్టబుల్ ఛార్జర్లు వేడెక్కి మంటలకు కారణమయ్యే ప్రమాదం ఉందని ఆ సర్క్యులర్‌లో పేర్కొంది. పవర్ బ్యాంక్‌లు, స్పేర్ బ్యాటరీలను కేవలం ప్రయాణికుల చేతిలో ఉండే హ్యాండ్ లగేజీలో మాత్రమే అనుమతించాలని, వాటిని ఓవర్‌హెడ్ కంపార్ట్‌మెంట్లలో పెట్టకూడదని ఆదేశించింది. అక్కడ మంటలు చెలరేగితే గుర్తించడం, ఆర్పడం కష్టమని వివరించింది.

**లిథియం బ్యాటరీలతో ఎందుకింత ప్రమాదం?**

లిథియం బ్యాటరీల వల్ల సంభవించే మంటలు చాలా తీవ్రంగా ఉంటాయని, కొన్నిసార్లు వాటంతట అవే వ్యాపిస్తూ నియంత్రించడం కష్టతరం అవుతుందని డీజీసీఏ హెచ్చరించింది. నాణ్యత లేని బ్యాటరీలు, పాతబడినవి, డ్యామేజ్ అయినవి, ఓవర్‌ఛార్జింగ్ వంటి కారణాల వల్ల అవి పేలిపోయే ముప్పు కూడా ఉంటుందని తెలిపింది. ఈ నేపథ్యంలో, విమానయాన సంస్థలు తమ భద్రతా ప్రమాణాలను సమీక్షించుకోవాలని, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించింది. ఏదైనా పరికరం నుంచి పొగ, వేడి లేదా అసాధారణ వాసన వస్తే వెంటనే క్యాబిన్ సిబ్బందికి తెలియజేయాలని ప్రయాణికులకు తప్పనిసరిగా సూచించాలని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది.గతంలో ఢిల్లీ విమానాశ్రయంలో ఇండిగో విమానంలో, దక్షిణ కొరియాలో ఎయిర్ బూసాన్ విమానంలో పవర్ బ్యాంక్‌ల వల్ల మంటలు చెలరేగిన ఘటనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎమిరేట్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ వంటి పలు అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఇప్పటికే ఇలాంటి నిబంధనలను అమలు చేస్తున్నాయి. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు డీజీసీఏ స్పష్టం చేసింది. అదేవిధంగా, విమానాశ్రయాల్లో చెక్-ఇన్ కౌంటర్లు, బోర్డింగ్ గేట్ల వద్ద ఈ ప్రమాదాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించాలని ఎయిర్‌పోర్ట్ ఆపరేటర్లకు కూడా సూచించింది.

# ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్.. సరికొత్త ఫీచర్‌ను తీసుకువస్తున్న వాట్సాప్..!




దాంతో అకౌంట్స్‌ను వాడుకునే సౌకర్యం అందుబాటులోకి తేబోతున్నది. ఈ అప్‌డేట్ ఐఓఎస్

బీటావెర్షన్‌లో అందుబాటులో ఉందిపముఖ ఇన్‌స్టం ట్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ ఐఫోన్ యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పిం ది. ఐఓఎస్ యూజర్ల కోసం సరికొత్త ఫీచర్‌ను తీసుకు వస్తున్నది. దాంతో ఒకేడివైజ్‌లో రెండు వాట్సాప్ అకౌంట్స్‌ను వాడుకు నేసౌకర్యం అందుబా టులోకి తేబోతున్నది. ఈ అప్‌డేట్ ఐఓఎస్ బీటావెర్షన్‌లో అందుబాటులో ఉంది. త్వరలోనే అందరికీ అందుబా టులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ ఫీచర్ అందుబాటులోకి వస్తే వేర్వేరు వ్యక్తిగత, ప్రొఫెషనల్ నంబర్లు ఉన్న వారికి మంచి ఆప్షన్‌గా మారనున్నది. ప్రతి అకౌంట్ చాట్ హిస్టరీ, బ్యాకప్స్, ప్రైవసీ సెట్టింగ్స్ భిన్నంగా ఉంటాయి. ముఖ్యంగా ఒక వాట్సాప్ అకౌంట్‌లో ఏదైనా మెసేజ్ వచ్చిన సమయంలో.. నోటిఫికేషన్ ఏ అకౌంట్ నుంచి వచ్చిందో సైతం స్పష్టంగా చూపిస్తుంది.సెక్యూరిటీ ఫీచర్స్‌ను మార్చే సమయంలో యాప్ లాక్ (ఫేస్ ఐడీ, పాస్‌కోడ్) సపోర్ట్ సైతం ఉంటుంది. ప్రస్తుతం ఈ ఫీచర్ పరిమిత సంఖ్యలో యూజర్లకు టెస్టింగ్ దశలో అందుబాటులో ఉంది. విజయవంతమైతో త్వరలోనే రోలవుట్ చేసే ఛాన్స్ ఉంది. చాలా మంది ఐఫోన్స్ యూజర్స్ రెండు నంబర్లు వ్యక్తిగత, ప్రొఫెషనల్ నంబర్స్‌ను వినియోగిస్తున్నారు. కొత్త ఫీచర్‌తో వాట్సాప్ బిజినెస్ వంటి యాప్‌ల అవసరం తక్కువగా ఉంటుంది. సజావు ఒక అకౌంట్ నుంచి మరో అకౌంట్‌కి మారడం, ప్రతి అకౌంట్‌కు సొంతంగా ఐడెంటిటీ ఉంటుంది. వాస్తవానికి చాలాకాలంగా ఐఓఎస్‌లో ఇలాంటి ఫీచర్ కోసం డిమాండ్ ఉన్నది. కొత్త ఫీచర్ కారణంగా వాట్సాప్ యూజర్లు మరింత నియంత్రణ, ఫ్లెక్సిబులిటి ఇస్తుంది. ప్రస్తుతం బీటా వెర్షన్‌లో ఈ ఫీచర్ టెస్టింగ్ దశలో ఉంది. అకౌంట్‌ను జోడించేందుకు రెండో నంబర్ అవసరమవుతుంది. అప్‌డేట్, టెస్ట్ ఫ్లైట్ ఇన్‌స్టాలేషన్ అవసరం అయ్యే అవకాశం ఉంది.

# పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్?- ఇకపై 100% విత్‌డ్రా చేసుకునే ఛాన్స్?!




ఈపీఎఫ్ విత్‌డ్రా నిబంధనలు సరళీకరించిన ఇకపై ఎలాంటి డాక్యుమెంటేషన్ అవసరం లేకుండా- అనారోగ్యం, విద్య, వివాహం కోసం 100 శాతం విత్‌డ్రా చేసుకునేందుకు అవకాశం! పీఎఫ్ ఖాతాదారులకు గుడ్ న్యూస్. ఈపీఎఫ్ఓ సోమవారం ఏడు కోట్లకు పైగా ఉన్న పీఎఫ్ ఖాతాదారుల కోసం విత్‌డ్రా నిబంధనలను సరళీకరించింది. ఇకపై ప్రత్యేక సందర్భాల్లో ఖాతాదారులు తమ ఈపీఎఫ్ అకౌంట్‌లోని 100 శాతం నిధులను ఉపసంహరించుకునేందుకు వీలు కల్పించింది.కేంద్ర కార్మిక శాఖామంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలోని ఈపీఎఫ్ఓ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ అయిన సెంట్రలో బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సీబీటీ) సోమవారం సమావేశమైంది. ఇందులో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నట్లు కార్మిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈపీఎఫ్ ఖాతాదారులకు మరింత సౌలభ్యం కలిగించేందుకు, సీబీటీ 13 సంక్లిష్టమైన నిబంధనలను కలిపి, ఒక నిబంధనలోకి తీసుకొచ్చింది. దీని ప్రకారం, అనారోగ్యం, విద్య, వివాహం, గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులు లాంటి అత్యవసర సమయాల్లో 100 శాతం పీఎఫ్ డబ్బులు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించింది. ఇంకా క్లియర్?గా చెప్పాలంటే, ఇప్పుడు ఉద్యోగులు తమ వాటాతో సహా యజమాని జమ జమ చేసిన పీఎఫ్ డబ్బులు కూడా పూర్తిగా విత్‌డ్రా చేసుకోవచ్చు.ఇంతకు ముందు వివాహం, విద్య రెండింటికీ కలిపి కేవలం 3 సార్లు మాత్రమే పీఎఫ్ అకౌంట్ నుంచి పాక్షిక ఉపసంహరణలు చేసుకోవడానికి వీలుండేది. కానీ దానిని ఇప్పుడు మరింత సరళీకరించారు. ఇకపై విద్య కోసం 10 సార్లు, వివాహం కోసం 5సార్లు ప్రావిడెంట్ ఫండ్ ఉపసంహరించుకునే వీలు కల్పించారు. అలాగే ఉద్యోగులు ఎవరైనా పీఎఫ్ విత్‌డ్రా చేయాలంటే, కనీసం 12 నెలల సర్వీస్ ఉండాలని నిర్దేశించారు.కారణాలు చెప్పాల్సిన పనిలేదు!గతంలో ఉపసంహరించాలంటే, కచ్చితంగా ఉండేది. అంటే ప్రకృతి వైపరీత్యాలు, నిరంతర నిరుద్యోగం, అంటు వ్యాధులు మొదలైన అత్యవసర పరిస్థితులు ఎదు ర్కొంటున్నట్లు ఈపీఎఫ్ఓకు చెప్పాల్సి ఉండేది.దీని వల్ల తరచుగా క్లెయిమ్?లు రిజెక్ట్ కావడం, దీనితో ఖాతాదారుల నుంచి ఫిర్యాదులు రావడం పరిపాటిగా ఉండేది. ఇప్పుడు ఆ సమస్యను కూడా క్లియర్ చేసే ప్రయత్నం చేశారు. ఇకపై ఈపీఎఫ్ ఖాతాదారులు తమ డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి ఎలాంటి కారణాలు చెప్పాల్సిన పనిలేదు.కానీ- కనీస బ్యాలెన్స్ ఉంటే మంచిది!పీఎఫ్ ఖాతాదారులు తమ కంట్రిబ్యూషన్‌లో కనీసం 25 శాతాన్ని ఎల్లప్పుడూ నిర్వహించాలని ఒక నిబంధన తీసుకువచ్చారు. దీని వల్ల ఈపీఎఫ్ఓ ఇచ్చే అధిక వడ్డీ రేటు (ప్రస్తుతం సంవత్సరానికి 8.25 శాతం) లభిస్తుంది. దీని వల్ల పెద్ద మొత్తంలో పదవీ విరమణ నిధి సమకూరే అవకాశం ఉంటుంది. ఈ హేతుబద్ధీకరణ వల్ల ఖాతాదారులకు అవసర సమయాల్లో నిధులు అందుతాయి. చివరకి పదవీ విరమణ సమయంలో కూడా పెద్ద మొత్తంలో డబ్బులు చేతికి వస్తాయి.ఈ తాజా నిబంధనల వల్ల ఖాతాదారులు ఎలాంటి పత్రాలు సమర్పించకుండానే తమ పీఎఫ్ డబ్బులను 100 శాతం క్లెయిమ్ చేసుకునే వీలు కలుగుతుంది.'విశ్వాస్ పథకం' ప్రారంభంపీఎఫ్ వ్యాజాల పరిష్కారం కోసం ఈపీఎఫ్ఓ ఇప్పుడు 'విశ్వాస్ పథకం'ను ప్రారంభించింది. పీఎఫ్ బకాయిల చెల్లింపులు ఆలస్యం కావడం లాంటి సమస్యలకు దీని ద్వారా పరిష్కారం లభిస్తుందని తెలిపింది. ఈ పథకం 6 నెలలపాటు అమలులో ఉంటుంది. తరువాత మరో 6నెలలు దానిని పొడిగిస్తారు. ఇది పీఎఫ్ ఖాతాదారులకు, పెన్షనర్లకు ఉపయుక్తంగా ఉంటుందని ఈపీఎఫ్ఓ తెలిపింది.అంతేకాదు ఈపీఎఫ్ఓ 3.0లో భాగంగా పీఎఫ్ సేవలను ఆధునికీకరించడానికి సీబీటీ – "కాంప్రిహెన్సివ్ మెంబర్?-సెంట్రిక్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫ్రేమ్‌వర్క్"ను ఆమోదించింది. దీని ద్వారా వేగంగా, ఆటోమేటిక్?గా క్లెయిమ్ సెటిల్మెంట్ జరిగిపోతుంది. అంతేకాదు వివిధ భాషల్లో సెల్ఫ్-సర్వీస్ అందుబాటులోకి వస్తుంది.

# త్వరలో 'ఆధార్'లో భారీ మార్పులు! కొత్తగా యాప్, ఫేసియల్ అథెంటికేషన్!




మన దేశంలో ఆధార్ కార్డు ప్రాముఖ్యం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు పొందాలన్నా, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు ఇలా ఎక్కడ ఏ పని జరగాలన్నా ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డు తప్పనిసరిగా మారిపోయింది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరికి ఆధార్ ముఖ్యమైన గుర్తింపు కార్డుగా మారింది. అంతటి ప్రాధాన్యమున్న ఆధార్‌లో ఇప్పటికే అనేక మార్పులు చేయగా, ప్రజలు సులభంగా వినియోగించేలా మరికొన్ని మార్పులను ప్రవేశపెట్టనుంది భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ). ఈ నేపథ్యంలోనే తెలుసుకుందాం.కాగా, ఆన్‌లైన్‌లో ఆధార్ వివరాలు మార్చుకునేలా ఇటీవలెకొత్తఅప్‌డేట్‌ను తీసుకు వచ్చారు. ఫలితంగా ఆధార్‌కు సంబంధించిన మొబైల్ నంబర్, ఈ మెయిల్ అడ్రస్, చిరునామాను సులభంగా ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చు. దీంతో ఆధార్ సెంటర్‌కు వెళ్లాల్సిన అవసరంఉండదు.తర్వాత బయో మెట్రిక్ అథెంటికేషన్‌లో కూడా కీలక మార్పులు తీసుకువచ్చింది ఆధార్ సంస్థ. ఇప్పటి వరకు ఉన్న ఫింగర్ ప్రింట్, కంటి ఐరిస్ స్కాన్‌ను ఇప్పుడు మరింత ప్రతిభావంతంగా పనిచేసేలా వర్పులు చేశారు. ఫలితంగా బ్యాంకింగ్, ఇన్సూరెన్స్‌తో పాటు ఇతర సేవలు ఉపయోగించే సమయంలో సులభంగా, వేగంగా పనులు పూర్తిచేసుకోవచ్చు. ముఖ్యంగా ప్రజల గోప్యతను దృష్టిలో పెట్టుకుని మాస్క్‌డ్ ఆధార్‌ను వినియోగించేలా ప్రచారం చేస్తుంది. ఇందులో 12 అంకెల పూర్తి ఆధార్ నంబర్ కాకుండా చివరి నాలుగు నంబర్?లు మాత్రమే కనిపిస్తాయి. దీని వల్ల యూజర్ల ప్రైవసీ భద్రంగా ఉంటుందని అంటున్నారు.బ్యాకింగ్? రంగంలో ముఖ్యమైన ఈ కేవైసీ ప్రక్రియను మరింత సులభంగా మార్చారు. ఫలితంగా కొత్త బ్యాంక్ ఖాతా, మొబైల్ కనెక్షన్?, లేదా ఏదైనా ఆన్‌లైన్ సేవలను సులభంగా పొందే అవకాశం కలుగుతుంది.పాన్, బ్యాంక్ ఖాతాలకు ఆధార్ కార్డును లింక్ చేసినప్పటి నుంచి ట్యాక్స్, ఆర్థిక సేవలకు సంబంధించిన మోసాలు తక్కువవయ్యాయి.త్వరలో తీసుకువచ్చే మార్పులుఆధార్‌ను మరింత సురక్షితంగా, ఆధునికంగా మార్చేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) అనేక మార్పులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే త్వరలోనే కొత్త మార్పులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. ఇందులో ముందుగా బయోమెట్రిక్ వెరిఫికేషన్‌లో భాగంగా ఫేస్ అథెంటికేషన్ ఫీచర్‌ను తీసుకురానుంది. ఫలితంగా ఇప్పుడు వాడుతున్న ఫింగర్ ప్రింట్?, ఐరిస్ స్కాన్‌కు అదనంగా ఫేసియల్ అథెంటికేషన్‌ను యూజర్లు వినియోగించుకోవచ్చు.ఇకపై ఆధార్ వెరిఫికేషన్‌ను ఆఫ్‌లైన్‌లోనూ చేసుకునేలా యూఐడీఏఐ కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. దీని వల్ల ఇంటర్‌నెట్ సదుపాయం లేకుండానే ఆధార్ వెరిఫికేషన్ సులభంగా చేసుకోవచ్చు.ముఖ్యంగా డిజిటల్ ఆధార్ వాలెట్‌లా ఉపయోగపడేలా కొత్తగా ఒక యాప్‌ను తీసుకురానుంది యూఐడీఏఐ. ఫలితంగా ఆన్‌లైన్?, ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ సులభంగా కావడంతో పాటు యూజర్ వివరాలు భద్రంగా ఉంటాయి.ఇంకా ప్రజల వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచేలా కొత్త ఎన్‌క్రిప్షన్?, మల్టీ ఫ్యాక్టర్ అథెంటికేషన్‌ను యూఐడీఏఐ ప్రవేశపెట్టనుంది. ఇది ప్రజల వివరాలను చోరీ కాకుండా చేసి మోసాలను అరికడుతుంది.

# బ్యాంక్ కస్టమర్లకు గుడ్ న్యూస్- ఇకపై గంటల వ్యవధిలోనే చెక్ క్లియరెన్స్!

బ్యాంక్ కస్టమర్లకు గుడ్ న్యూస్. ఇకపై చెక్కు క్లియరన్స్ ఒక్కరోజులోనే (సేమ్ డే) పూర్తి కానుంది. అది కూడా కొన్ని గంటల్లోపే. ఆర్?బీఐ సూచించిన ఈ సెటిల్మెంట్ ఫ్రేమ్‌వర్క్ అక్టోబర్ 4 నుంచే అమల్లోకి రానుంది.టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక చాలా వరకు బ్యాంకింగ్? కార్యకలాపాలు వేగవంతం అయ్యాయి. మొబైల్‌లోనే వేగంగా నగదు చెల్లింపు, స్వీకరణ చేసుకునే వెసులుబాటు కలిగింది. ముఖ్యంగా మొబైల్ అప్లికేషన్ (బ్యాంకింగ్ యాప్స్) అందుబాటులోకి వచ్చాక బ్యాంకులకు వెళ్లాల్సిన అవసరం చాలా వరకు తగ్గింది. కానీ ఇప్పటికీ చెక్కుల విషయంలో మాత్రం చాలా ఆలస్యం అవుతోంది. ప్రస్తుతం ఏదైనా ప్రైవేటు బ్యాంకులైన హెచ్?డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా ప్రైవేటు బ్యాంకులు అన్నీ అక్టోబర్ 4 నుంచి ఒకే రోజు చెక్ క్లియరెన్స్ చెక్కు క్లియర్ కావాలంటే కనీసం 2 రోజుల సమయం పడుతోంది. దీని వల్ల కస్టమర్లకు ఎంతో ఇబ్బంది ఏర్పడుతోంది. అందుకే ఆర్?బీఐ నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. దీని ప్రకారం, ఇకపై చెక్ క్లియరెన్స్ ఒక్కరోజులోనే పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనికి ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు అంగీకరించడంతో నుంచి చెక్ క్లియర్స్ అదే రోజు కొన్ని గంటల్లోనే పూర్తి కానుంది.ఇది ఎలా పనిచేస్తుందిచీ దానిని క్లియర్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి 3 నుంచి రెండో ఫేజ్ ప్రారంభం కానుంది. ఇదే జరిగితే మునుపటిలా రోజుల తరబడి చెక్ క్లియరెన్స్ కోసం వేచి చూడాల్సిన అవసరం తప్పుతుంది.దేశంలోని అతిపెద్ద ప్రైవేటు బ్యాంకులైన హెచ్?డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా ప్రైవేటు బ్యాంకులు అన్నీ అక్టోబర్ 4 నుంచి ఒకే రోజు చెక్ క్లియరెన్స్ చేస్తామని తెలియజేశాయి. అయితే చెక్ బౌన్స్ కాకుండా, ఆలస్యం లేదా తిరస్కరణకు గురికాకుండా ఉండడానికి కస్టమర్లు అన్ని వివరాలు కచ్చితంగా నింపాల్సి ఉంటుందని అవి స్పష్టం చేశాయి. అంతేకాదు భద్రత కోసం పాజిటివ్ పే సిస్టమ్‌ను ఉపయోగించాలని బ్యాంకులు తమ కస్టమర్లను కోరుతున్నాయి. రూ.50వేల కంటే ఎక్కువ విలువైన చెక్కులను డిపాజిట్ చేయాలంటే, కనీసం 24 పనిగంటలకు ముందు కస్టమర్ల తమ ఖాతా నంబర్?, చెక్ నంబర్?, తేదీ, డబ్బు మొత్తం, లబ్ధిదారుడి పేరును బ్యాంకుకు తెలియ జేయాలని సూచిస్తున్నాయి. అన్ని వివరాలు సరిపోతేనే, బ్యాంకులు ఆ




చెక్‌లను ధ్రువీకరిస్తాయి. ఆ తరువాత అన్ని వివరాలు సరిపోతేనే చెక్‌లను క్లియర్ చేస్తాయి. లేకుంటే చెక్ క్లియరెన్స్ అభ్యర్థనను తిరస్కరించే అవకాశం ఉంటుంది.




# వెంకీ అట్లూరి, సూర్య సినిమాలో మరో స్టార్ హీరో క్రేజీ టాక్‌లో నిజమెంత?

కోలీవుడ్ యాక్టర్ సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి వెంకీ అట్లూరి డైరెక్ట్ చేస్తున్న సూర్య 46 ఈ మూవీలో ప్రేమలు ఫేం మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తుండగా.. సీనియర్ నటి రవీనా టాండన్ కీలక పాత్ర పోషిస్తోంది. జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్ ఒకరు కామియో రోల్‌లో కనిపించబోతున్నాడన్న వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ కీలక పాత్రలో నటించనున్నాడని ఇన్‌సైడ్ టాక్. ప్రస్తుతానికి దీనికి సంబంధించి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ న్యూస్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు అభిమానులు. తాజా టాక్ ప్రకారం 45 ఏండ్ల వ్యక్తికి 20 ఏండ్ల యువతికి మధ్య రిలేషిన్ షిప్ నేపథ్యంలో సినిమా ఉండబోతుందట. ఏజ్ గ్యాప్ ఎక్కువగా ఉన్న వీరిద్దరి మధ్య ప్రేమ చిగురిస్తుందా..? ఇద్దరి మధ్య ట్రాక్ ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. సూర్య 46 చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.సూర్య మరోవైపు సుధాకొంగర డైరెక్షన్‌ల సూర్య 47లో నటిస్తున్నాడని తెలిసిందే.



# కామెడీ హీరో నుంచి కంటెంట్ స్టార్‌గా శ్రీవిష్ణు..

టాలీవుడ్‌లో సహజ నటన, టైమింగ్‌తో నవ్వులు పంచే హీరోలలో శ్రీవిష్ణు ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. చిన్న చిన్న పాత్రలతో కెరీర్‌ను ప్రారంభించిన ఆయన, క్రమంగా తన టాలెంట్‌ను నిరూపించుకుంటూ హీరోగా నిలదొక్కుకున్నారు. ఓవర్ యాక్షన్‌కు దూరంగా, సహజమైన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే శ్రీవిష్ణు స్టైల్. అందుకే ఇప్పుడు "శ్రీవిష్ణు సినిమా అంటే కచ్చితంగా నవ్వులు ఉంటాయి" అనే నమ్మకం ఆడియన్స్‌లో బలంగా ఏర్పడింది. ఇటీవల ఆయన ఖాతాలో పడిన వరుస హిట్లు ఈ బ్రాండ్‌ను మరింత బలపరిచాయి. సామజవరగమన, ఓం భీమ్ బుష్, స్వాగ్, సింగిల్ వంటి సినిమాలు శ్రీవిష్ణును కంటెంట్ బేస్డ్ కామెడీ హీరోగా నిలబెట్టాయి. ముఖ్యంగా 'సింగిల్' విజయం తర్వాత యూత్ ఆడియన్స్‌లో ఆయన క్రేజ్ గణనీయంగా పెరిగింది. ఈ సినిమాతో శ్రీవిష్ణు కెరీర్ కొత్త గేర్‌లోకి వెళ్లిందనే చెప్పాలి. ఈ విజయోత్సాహంతో శ్రీవిష్ణు కొత్త ఏడాదిని కూడా బాక్సాఫీస్ సందడితో ప్రారంభించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న మృత్యుంజయ్, కామ్రేడ్ కళ్యాణ్ చిత్రాలు షూటింగ్ చివరి దశలో ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లోనూ శ్రీవిష్ణు పాత్రలు గతానికి భిన్నంగా ఉంటాయనే టాక్ వినిపిస్తోంది. పాత్రల ఎంపికలో ఎప్పటికప్పుడు కొత్తదనం చూపిస్తున్న శ్రీవిష్ణు, ఈ సినిమాలతో మరోసారి తన వర్సటిలిటీని చూపించనున్నారని సినీ వర్గాలు అంటున్నాయి. ఇక శ్రీవిష్ణు కెరీర్‌లో కీలక మైలురాయిగా నిలిచిన 'సామజవరగమన' దర్శకుడు రామ్ అబ్బరాజుతో మరోసారి జతకట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్ మార్చి నెలలో సెట్స్‌పైకి వెళ్లే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. వీరి కాంబినేషన్‌పై ఇప్పటికే మంచి అంచనాలు ఉండటంతో, రెండో సినిమా కూడా అదే స్థాయిలో వినోదాన్ని అందిస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.




# 'మత్తు వదలరా' దర్శకుడి కొత్త సినిమా టీజర్ రిలీజ్

'మత్తు వదలరా' సినిమాలతో ఆకట్టుకున్న దర్శకుడు రితేశ్ రానా.. కమెడియన్ సత్యని హీరోగా పెట్టి ఓ మూవీ తీస్తున్నాడు. అదే 'జెట్లీ'. ఇప్పుడు న్యూఇయర్ శుభాకాంక్షలు చెబుతూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. జనరల్ కంపార్ట్‌మెంట్ హీరో అని సత్య చివరలో చెప్పిన డైలాగ్ ఫన్నీగా ఉంది. సత్య, వెన్నెల కిశోర్, రియా సింఘా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాని పూర్తిగా ఫ్లైట్‌లోనే తీసినట్లు గ్లింప్స్ చూస్తే అనిపించింది. హైజాక్ లాంటిది జరిగితే విమానంలోని ఉన్న వాళ్లు ఎలా ప్రవర్తించారు, తద్వారా ఎలాంటి కామెడీ వచ్చిందనే పాయింట్‌తో మూవీ తీశారనిపిస్తుంది. వెన్నెల కిశోర్ పాత్ర.. నువ్వు హీరోవా? టైర్ 1? టైర్ 2? అని సత్య పాత్రని అడిగితే.. జనరల్ కంపార్ట్‌మెంట్ అని బాగుంది. బహుశా వేసవిలో దీన్ని థియేటర్లలోకి తీసుకొస్తారేమో?

# క్వీన్ ఆఫ్ 'మార్క్'గా దీప్శిఖ చంద్రన్.. ఫ్యాన్స్ ఫిదా



కన్నడ సూపర్‌స్టార్ కిచ్చా సుదీప్ హీరోగా నటించిన హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మార్క్'.డిసెంబర్ 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తూ బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన దీప్శిఖ చంద్రన్ నటన, స్క్రీన్ ప్రెజెన్స్ కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. కన్నడ సినీ ఇండస్ట్రీలో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన దీప్శిఖ చంద్రన్.. ఈ చిత్రంలో బలమైన పాత్రలో కనిపించి అద్భుతమైన ప్రశంసలు అందుకుంటోంది. ఆమె యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ సీన్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా ఆమె ధీరవనిత పాత్రకు మహిళా ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. థియేటర్లలో సినిమా చూసిన ప్రేక్షకులు దీప్శిఖను "మార్క్ క్వీన్", "క్వీన్ ఆఫ్ మార్క్" అని పిలుచుకుంటూ సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. సాధారణంగా యాక్షన్ సినిమాల్లో హీరోయిన్ పాత్రలు పరిమితంగా ఉంటాయి కానీ, 'మార్క్'లో దీప్శిఖ పాత్ర బలంగా నిలిచి సినిమాకు మరింత బలం చేకూర్చింది. పాజిటివ్ మౌత్ టాక్, థియేటర్ స్పందనతో 'మార్క్' కన్నడ మార్కెట్‌లో దూసుకుపోతోంది. ఈ విజయం దీప్శిఖ చంద్రన్ కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కన్నడ ప్రేక్షకులకు కొత్త క్రష్‌గా మారిన దీప్శిఖకు గుర్తింపు, ఆదరణ పెరుగుతున్నాయి.

# మెగా హీరోలకి వరుస డిజాస్టర్స్.. ఆశలన్నీ మన శంకర వరప్రసాద్ గారుపైనే!

ప్రస్తుతం మెగా హీరోలకి బ్యాడ్ టైమ్ నడుస్తుంది. ఇటీవలి కాలంలో ఆ ఫ్యామిలీ నుండి వచ్చిన హీరోల సినిమాలు బాక్సాఫీస్ దగ్గర నిరాశపరిచాయి. కొద్ది రోజుల క్రితం విడుదలైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ బడ్జెట్ చిత్రం 'హరిహర వీరమల్లు' ఆశించిన స్థాయిలో ఓపెనింగ్స్ రాబట్టలేకపోయింది. అంచనాలకు విరుద్ధంగా, తొలి రోజే ఈ చిత్రం టైర్-1 హీరోల రేంజ్ ఓపెనింగ్స్ కన్నా తక్కువ వసూళ్లు నమోదు చేసింది. రూ.250 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'హరిహర వీరమల్లు' మూవీ, తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.64.74 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. మొత్తంగా రూ.44.7 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్టు సమాచారం. హరిహర వీరమల్లు చిత్రానికి మొత్తంగా రూ.128 కోట్ల థియేట్రికల్ బిజినెస్ జరిగింది. అందులో 33 శాతం మొదటి రోజు రాబట్టగలిగాడు పవన్ కళ్యాణ్. అయితే సెకండాఫ్‌కి తీవ్రమైన నెగిటివ్ టాక్ రావడంతో రెండో రోజు అడ్వాన్స్ బుకింగ్స్‌పై ఆ ప్రభావం తీవ్రంగా పడింది అని చెప్పాలి. తొలిరోజుతో పోలిస్తే రెండో రోజు ఈ మూవీకి 30 శాతం కూడా టికెట్లు అమ్ముడు కాలేదు. మరోవైపు అదే సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎడతెడపి లేకుండా కురుస్తున్న వర్షాలు కూడా 'హరిహర వీరమల్లు' మూవీ వసూళ్లపై ప్రభావం చూపించాయని ట్రేడ్ పండితులు అంటున్నారు. 'హరిహర వీరమల్లు' మూవీ రూ.30 నుంచి రూ.50 కోట్ల వరకూ నష్టాలు చవిచూసిందని ట్రేడ్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఇటీవల వచ్చిన ఓజీ చిత్రం సేఫ్ జోన్‌లో పడ్డా కూడా, అన్ని వర్గాల ప్రేక్షకులని అలరించలేకపోయిందని సమాచారం. ఫ్యాన్స్ మాత్రమే ఈ సినిమాని ఎంజాయ్ చేశారని అంటున్నారు. 'హరిహర వీరమల్లు'తో పాటు, ఇటీవల మెగా ఫ్యామిలీ నుండి వచ్చిన సినిమాలు వరుసగా డిజాస్టర్లు అయ్యాయి. పవన్ కళ్యాణ్ ఓజీ చిత్రం కాస్త ఉపశమనం కలిగించింది. చిరంజీవి 'వాల్తేరు వీరయ్య' విజయానంతరం'భోళా శంకర్' భారీ ఫెయిల్యూర్ (రూ.50 కోట్ల గ్రాస్ కూడా సాధించలేకపోయింది). ఇక రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' రూ.350 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కగా, కనీసం రూ.100 కోట్ల షేర్ కూడా రాబట్టలేక ఎపిక్ డిజాస్టర్ అయింది. ఇక వరుణ్ తేజ్ వరుసగా గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్', 'మట్కా' చిత్రాలతో వరుస డిజాస్టర్స్ చవి చూశాడు. పంజా వైష్ణవ్ తేజ్ 'ఆదికేశవ'తో మరో డిజాస్టర్ తన ఖాతాలో వేసుకున్నాడు. ట్రేడ్ విశ్లేషకుల అంచనాల ప్రకారం, గత రెండు సంవత్సరాల్లో మెగా హీరోల సినిమాల వల్ల నిర్మాతలు రూ.300 కోట్లు నుంచి రూ.400 కోట్లు వరకు నష్టపోయినట్టు చెబుతున్నారు.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079 , 7936122101,9951751662,